బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం-15, అక్టోబర్ - 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమకారుడి కాల్చివేత



వివరాలు 4లో..

మెడికవర్.. రేవంత్ బినామీ దవాఖాన



వివరాలు 2లో..

సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

- రెండుపార్టీలు కలిసి అదానీకో, అంబానీకో అమ్ముతయ్
- సింగరేణి స్కామ్‌లపై బీజేపీ నేతలు నోరుమెదపరేం?
- కమీషన్లు ముడుతున్నయా.. కప్పం కడుతున్నరా?
- కార్మిక గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్



కరీంనగర్, అక్టోబర్ 14 : మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కుంభకోణాల కుంభమేళా జరుగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో సైట్ విజిట్ స్కామ్, డీజిల్ స్కామ్, జిలెటిన్ స్టిక్స్ స్కామ్, సోలార్ స్కామ్, జైపూర్ పవర్ స్కామ్.. ఇలా స్కాముల లిస్ట్ చిత్ర గుప్తుడి చిట్టా కూడా సరిపోనంత పెద్దగా ఉన్నదని దుయ్యబట్టారు. ఇప్పటికే ట్రాన్స్‌కోలో 24శాతం వాటాను ప్రైవేట్ అప్పగించేందుకు ద్వారాలు తెరిచిన రేవంత్ సర్కార్, ఇక సింగరేణిని కూడా ఏ అదానీకో, అంబానీకో అప్పజెప్పి ప్రైవేట్ పరం చేయాలని కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం రాత్రి సింగరేణి కార్మిక

రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి

- మళ్లీ ఈ జిల్లాలో వలసలు మొదలైనయి : హరీశ్ రావు



హైదరాబాద్, అక్టోబర్ 14: కేసీఆర్ ఎప్పుడో చెప్పారు.. కాంగ్రెసోళ్లు గెలిస్తే రైతు బంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్.. అయిందా మరి ఇప్పుడు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గద్వాల రైతుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టిండు. రైతు బీమా బంద్ పెట్టిండు. 24 గంటల కరెంట్ 7 గంటలకు వచ్చేసింది.. కళ్యాణ లక్ష్మి పిల్లలు పుట్టినంక వస్తుంది.. కేసీఆర్ ఉన్నప్పుడు కల్యాణలక్ష్మి పెళ్లికి వచ్చింది.. రేవంత్ రెడ్డి వచ్చినంక పిల్లలు పుట్టిన తర్వాత వచ్చింది. తులం బంగారం ఇస్తమన్నరు.. ఉత్తదైపోయిందా.. లేదా..? అని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి అన్నారు హరీశ్ రావు. ఇయ్యాళ్ల పాలమూరు బిడ్డ అని చెప్పుకునే అర్హత రేవంత్ రెడ్డికి లేదు. ఎందుకంటే నువ్వు పాలమూరు ఎత్తిపోతలను పండబెట్టినవ్.. నీళ్లు ఇయ్యలేదు. మళ్లీ పాలమూరు జిల్లాలో వలసలు మొదలైనయి. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలకు వచ్చే మాట ఒక్కటే. నిరంజన్న మీకు అండగా ఉన్నరు.. హనుమంతు అద్భుతంగా పనిచేస్తున్నడు. కేశవ్ ఉండనే ఉన్నారు.. అలంపూర్ ఎమ్మెల్యే మీ పక్కనే ఉన్నారు. ఏ ఆపద వచ్చినా మీకు ఎమ్మెల్యే తయారుగా ఉండనే ఉన్నడు.

మిగతా 3లో..

‘ఎస్సారెస్పీ’ విడుదలలో వివక్ష ఎందుకు?



- కరీంనగర్, చొప్పదండికి నీళ్లు ఇవ్వరా?: ఎమ్మెల్యే గంగుల
- రైతులతో కలిసి ఆందోళన
- అధికారులతో చర్చలు జరుపుతూనే

గేట్లు ఎత్తి నీటి విడుదల

వివరాలు 2లో..

కాంగ్రెస్‌కు కరెంట్ షాక్ తప్పదు



- 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి
- కరెంట్ కోసం రోడ్డెక్కిన రైతన్న

వివరాలు 2లో..

అఖిలేష్ యాదవ్‌కు షాక్..



బీజేపీలో చేరిన ఎస్పీ రెబల్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, అక్టోబర్ 14: సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు బుధవారం బీజేపీలో చేరారు. 2022లో ఈ ముగ్గురూ ఎస్పీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు. గౌరి గంజ్ నుంచి గెలిచిన రాకేష్ ప్రతాప్ సింగ్, గోసయ్‌గంజ్ నుంచి గెలిచిన అభయ్ సింగ్, కల్పి నుంచి గెలిచిన వినోద్ చతుర్వేది బీజేపీలో చేరారు. ఈ ముగ్గురు ఇప్పటికే ఎస్పీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. 2024లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో వీరు ఎస్పీ జారీ చేసిన విప్‌కు వ్యతిరేకంగా బీజేపీ అభ్యర్థికి ఓటు వేశారు. 2027లో ఉత్తర ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎస్పీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడం అఖిలేష్ యాదవ్‌కు భారీ ఎదురుదెబ్బగానే పరిగణించాలి. పార్టీ మారిన ముగ్గురూ ఎస్పీకి అత్యంత కీలకమైన నేతలే. మరికొందరు నేతలు

మిగతా 3లో..

హైకోర్టు జడ్జిగా జస్టిస్ వినోద్‌కుమార్ ప్రమాణం



హైదరాబాద్, అక్టోబర్ 14: మద్రాస్ హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ తడకమల్ల వినోద్‌కుమార్ బుధవారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీ శ్యాంకోశీ మొదటి కోర్టు హాలులో ఆయనతో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ వినోద్‌కుమార్ కుటుంబసభ్యులతోపాటు అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి, అదనపు సొలిసిటర్ జనరల్ బీ నరసింహశర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, అడ్వకేట్ జనరళ్లు తదితరులు పాల్గొన్నారు.

‘ల్యాంకో’కు బకాయిలపై 28 వరకు స్టే



- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

వివరాలు 3లో..

మందు బాబులకు షాక్..



- తెలంగాణలో ఫారిన్ లిక్కర్ ధరల పెంపు..!

వివరాలు 4లో..

బ్లూ డ్రమ్ మర్డర్ కేసు

నిందితులు ముస్కాన్, సాహిల్‌కు మరణశిక్ష



హైదరాబాద్, అక్టోబర్ 14: దేశంలో సంచలనం సృష్టించిన మీరట్, బ్లూడ్రమ్ మర్డర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితులు ఇద్దరికీ మరణ శిక్ష విధిస్తూ మీరట్‌కు చెందిన జిల్లా కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. ఈ మేరకు జిల్లా కోర్టు జడ్జి అరవింద్ కుమార్ మిశ్రా తీర్పు

మిగతా 3లో..

జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా రాహుల్, ప్రతిపక్షాల పిటిషన్..

రిజిస్టర్ చేసిన సుప్రీంకోర్టు



హైదరాబాద్, అక్టోబర్ 14: సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతోపాటు ఇండియా బ్లాక్‌కు చెందిన 11 పార్టీలు కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌కు సుప్రీంకోర్టు రిజిస్టర్ చేసి, విచారణకు స్వీకరించింది. దీని ప్రకారం అక్టోబర్ 26న కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది.సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా ఈ పిటిషన్‌కు ఒక రిట్ నెంబర్ రావడంతో, వరుస ప్రకారం విచారణ మొదలవుతుంది. ఈ పిటిషన్‌ను మొదట రాహుల్ గాంధీ, ఆ తర్వాత మరో 11 పార్టీలు కలిసి దాఖలు చేశాయి. ఆ తర్వాత టి.తిరుమవలవన్, సజ్జాద్ అహ్మద్ కిచ్లూ కలిసి పిటిషన్లో చేరారు. దీంతో ఈ పిటిషన్ దాఖలు చేసిన వారి సంఖ్య 13కు చేరింది. భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు, సర్‌లో అవకతవకలు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా వంటి అంశాలతో ఈ పిటిషన్ దాఖ లైంది. అయితే, ఈ పిటిషన్‌లో 14 తప్పులు ఉన్నట్లు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ తెలిపింది. దీంతో పిటిషనర్లకు సంబం ధించి తగిన ధృవపత్రాలు సమర్పించాలని సంబంధిత న్యాయవాదికి సూచించింది. తగిన కోర్టు ఫీజు (రూ.220) కూడా చెల్లించలేదని తెలిపింది. అనంతరం వీటిని సరిదిద్దడంతో సుప్రీంకోర్టు కేసు రిజిస్టర్ చేసినట్లు తెలుస్తోంది.

కరెంట్ ఎందుకు కట్ చేస్తున్నరు?

- ఉత్పత్తి ఎందుకు పెంచడం లేదు?
- విద్యుత్తు సంక్షోభం, కరువుపై సమీక్షలో అధికారులపై ముఖ్యమంత్రి చిందులు
- స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీని సస్పెండ్ చేస్తానంటూ బెదిరింపులు
- విద్యుత్తు, తాగునీటి సంక్షోభం తప్పదని మరోమారు చెప్పిన సీఎం రేవంత్



వివరాలు 3లో..

రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కేంద్రం బ్రేక్..



- ప్రస్తుత అలైన్‌మెంట్‌తో ప్రాజెక్టుకు ఆమోదం కష్టమే!

4లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

మెడికవర్.. రేవంత్ బినామీ దవాఖాన



హైదరాబాద్, అక్టోబర్ 14: మెడికవర్ హాస్పిటల్.. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బినామీ దవాఖాన అని కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసు దేవరెడ్డి ఆరోపించారు. అక్ర మాలకు నిలయంగా మారిన ఆ హాస్పిటల్ వద్ద నిత్యం వందలాది మంది పోలీసుల ను కాపలా పెట్టారని ఆయన దుయ్యబట్టారు. గురువారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత రాయల కార్తీక్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గాంధీభవన్ అక్రమాలకు అడ్డాగా మారిందని విమర్శి ంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలు ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజలను పీడిస్తున్నరు.. మంత్రులు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నరు.. హైడ్రాను బూచి గా చూపి అడ్డగోలుగా దండుకుంటున్నరు' అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.హైడ్రా పేరిట అక్రమ వసూళ్లు.. మూసీ సుందరీకరణ ముసుగులో భూదందాలు.. రవాణా శాఖలో స్మార్ట్ కార్డుల స్కామ్.. హౌసింగ్‌బోర్డులో భూముల స్కామ్.. బడిపిల్లల బంకర్‌బెడ్స్ స్కామ్.. ట్రంక్ బాక్సులు, గురుకుల బెండర్లు.. కోడిగుడ్ల బెండర్లు.. ఫోర్త్‌సిటీ.. ఇలా ఏ టూ జడ్ కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలమయమైందని ధ్వజమెత్తారు. కేటీఆర్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదర ణను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నాడని వాసుదేవరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో బీఆర్ఎస్‌లో చేర్చుకోవాలని కేటీఆర్ కాళ్లు మొక్కింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తన భూదందాలపై వచ్చిన ఆరోపణలపై దృష్టి మరల్చేందుకే కేటీఆర్, హరీశ్‌రావుపై ఇష్టారీతిన మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కరెంట్ లేక, సాగునీరందక రుణమాఫీ కాక, రైతుభరోసా డబ్బులు జమకాక రైతులు కష్టాల్లో ఉంటే బల్మూరి మాత్రం దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని నిప్పులు చెరిగారు.

ఇంధనం, గ్యాస్ కొరత రాకుండా చూడాలి

- పార్లమెంటరీ కమిటీ మీటింగ్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, అక్టోబర్ 14: పశ్చిమాసి యాలో నెలకొన్న అనిశ్చిత, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశంలో క్రూడాయిల్, పెట్రోల్, డీజిల్ సహా వంట గ్యాస్ సరఫరాకు ఎలాంటి విఘాతం కలుగకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఢిల్లీ పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ భవనంలో బుధవారం పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీసంఘం సమావేశం జరిగింది.కమిటీ చైర్మన్ సునీల్ దత్తాత్రే తటరే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర, అంతర్జాతీయ పరిణామాల వల్ల దేశీయ ఇంధన మార్కెట్ ప్రభావితం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత విజయ దశమి, దీపావళి పండుగల సమయంలో సాధారణ ప్రజలు, గృహిణులకు ఇబ్బందుల్లేకుండా వంట గ్యాస్ సిలిండర్లు డెలివరీ అయ్యేలా చూడాలని కోరారు.అదే సమయంలో పెట్రోలియం రంగంలో వృథా, వ్యర్థాలను అరికట్టడంతోపాటు డిపోలు, ప్లాంట్లలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా భద్రతా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు, స్థాయీసంఘ సభ్యులు విస్తృతంగా చర్చలు జరిపారు. పెట్రోలియం పార్లమెంటరీ స్థాయీసంఘం చైర్మన్‌గా తిరిగి నియమితులైన సునీల్ దత్తాత్రే తటరేకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఇంధన భద్రత, సామాన్య పౌరుల ప్రయోజనాల దృష్ట్యా చమురు సంస్థలు నిరంతరం కార్యాచరణతో ముందుకు సాగాలని ఈ భేటీలో నిర్ణయించారు.

కాంగ్రెస్‌కు కరెంట్ షాక్ తప్పదు



- 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి
- కరెంట్ కోసం రోడ్డెక్కిన రైతన్న

హైదరాబాద్, అక్టోబర్ 14: రాష్ట్రంలో కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పంటను కాపాడుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాడు. కోతలులేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్నాడు. ఇదే సమయంలో రైతులకు బీఆర్ఎస్ నేతలు అండగా నిలుస్తున్నారు. అన్నదాతలను ఆదుకోవాలని ధర్నాలు చేపడుతున్నారు. సబ్‌స్టేషన్లను ముట్టడిస్తున్నారు. అయినా ప్రభుత్వం కోతలు విధిస్తూనే ఉన్నది.

రెండ్రోజులు పీఆర్‌టీయూ కౌన్సిల్ భేటీ

- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా
- 33 జిల్లాల నుంచి రానున్న 3వేల మంది ప్రతినిధులు

రామగిరి, అక్టోబర్ 13: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంఘం భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన, నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలే ప్రధాన ఎజెండాగా పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు నల్లగొండ వేదిక కానున్నది. గంధంవారి గూడెం రోడ్డులోని గుండెగోని మైసయ్య కన్వెన్షన్ హాలులో గురు, శుక్రవారాల్లో ఈ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీచర్ ఎమ్మెల్సీ పింగళీ శ్రీపాల్‌రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి రాను న్నారు.రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, సుంకరి భిక్షంగౌడ్, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు 3వేల మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. కాగా, సమావేశాల తొలిరోజు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వానికి సమర్పించాల్సిన వినతులు, సంఘం చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేయనున్నారు. రెండోరోజు నూతన కమిటీ ఎన్నిక, ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

సభలను విజయవంతం చేయాలి : భిక్షంగౌడ్

నల్లగొండ, అక్టోబర్ 14: పీఆర్‌టీయూ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశాలను మూడు వేల మం దితో నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని ఈ సమావేశాలను విజయ వంతం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ పిలుపునిచ్చారు. బుధ వారం ఆయన నల్లగొండలోని పీఆర్‌టీయూ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో పాత కార్యవర్గాన్ని రద్దు చేసి, కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవటంతోపాటు రానున్న రెండేండ్లలో సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర క్రమశిక్షణా సంఘం రాష్ట్ర చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, డీవీఎస్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులు తిరగబడితే దక్షిణాది రాష్ట్రాలన్నీ చిమ్మచీకట్లోనే..

- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, అక్టోబర్ 14: సింగరేణి కార్మికుల పోరాట పటి మను, తెలంగాణ రాష్ట్ర సాధనలో వారు చేసిన త్యాగాలను ఎవరూ మరిచిపోలేరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గోదావరిఖని సింగరేణి స్టేడియంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన మాట్లాడుతూ.. సింగ రేణి కార్మికులు ఉత్పత్తిలోనే కాకుండా ఉద్యమాల్లోనూ ముందుం టారని కొనియాడారు. కార్మికులు సమ్మెకు దిగితే దక్షిణాది రాష్ట్రాలన్నీ చీకట్లో ఉండిపోయే పరిస్థితి ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర చరిత్రలో నిలిచిపో తుందని పేర్కొన్నారు.సింగరేణికి 137 ఏళ్ల చరిత్ర ఉందని, ఈ సంస్థ అభివృద్ధి వెనుక కార్మికుల చెమట, రక్తం, ఎన్నో త్యాగాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. బొగ్గు ఉత్పత్తి కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేని వని కొనియాడారు. గనుల్లో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారు, అంగవైకల్యానికి గురైనవారు ఎంతోమంది ఉన్నారని గుర్తుచేశారు. దేశానికి విద్యుత్ వెలుగులు అందించడంలో సింగరేణి కార్మికుల కృషి ఎంతో కీలకమని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపునకు స్పందించి సింగరేణి కార్మికులు సకల జనుల సమ్మెలో చురుగ్గా పాల్గొన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకసారి 35 రోజులు, మరోసారి ఏడు రోజులు కలిపి మొత్తం 42 రోజులపాటు బొగ్గు ఉత్పత్తిని నిలిపివేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని అన్నారు. ఆ సమయంలో బొగ్గు ఉత్పత్తి ఆగిపోవడంతో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సరఫ రాపై తీవ్ర ప్రభావం పడిందని పేర్కొన్నారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం ప్రారంభించినప్పటి నుంచి సింగ రేణి కార్మికులు ఆయనకు అండగా నిలిచారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సమయంలోనూ కార్మి కులు ఉద్యమంలో భాగస్వాములయ్యారని చెప్పారు. సాధారణం గా కార్మికులు వేతనాలు, బోనస్‌లు, హక్కుల కోసం పోరాటాలు చేస్తారని, కానీ తెలంగాణలో మాత్రం తమ రాష్ట్రం కోసం కూడా కార్మికులు ఉద్యమించారని అన్నారు. అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన గడ్డ గోదావరిఖని అని గర్వంగా పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల త్యాగాలను, తెలంగాణ ఉద్యమంలో వారు పోషించిన కీలక పాత్రను ఎప్పటికీ మరిచిపోలేమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఉత్పత్తిలోనూ, పోరాటాల్లోనూ సింగరేణి కార్మికులు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు.

పాలమూరుకు పట్టిన గ్రహణం రేవంత్..హరీశ్ రావు



మహబూబ్‌నగర్, అక్టోబర్ 14 : ఉమ్మడి పాలమూరు జిల్లాకు రేవంత్‌రెడ్డి రూపంలో గ్రహణం పట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నీళ్లు ఎత్తకపోవడం, కరెం ట్ ఇవ్వకపోవడంతో మళ్లీ పాలమూరుకు ఈ రేవంత్ సర్కార్ కరువును తెచ్చి పెట్టిందని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు కట్టిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వలసలను వాపస్ తెచ్చారని చెప్పారు. కానీ, అసమర్థ విధానాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలను మళ్లీ వలసల పాలు చేశారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి.. చెప్పినట్టే పాత వ లసల రోజులు తీసుకొచ్చాడని ఎద్దేవా చేశారు.గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో దాదాపు 40 దళిత కుటుంబాలు పొట్టచేత పట్టుకొని కూలిపనుల కోసం పక్క రాష్ట్రమైన కర్ణాటకకు వలస వెళ్లడమే అందుకు నిదర్శనమని గుర్తుచేశారు. వారు ఘోర ప్రమాదానికి గురవగా, వారిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. పలువురు తీవ్రగాయాల పాల య్యారు. ఈ మేరకు బుధవారం ఇందువాసి గ్రామానికి వెళ్లిన హరీశ్‌రావు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో తాను ఇక్కడికి వచ్చానని చెప్తూ, మృతుల కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థికసాయం అందజే శారు. గాయపడిన వారికీ తక్షణసాయంగా అందజేశారు. అనం తరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వం వెంటనే మృ తుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తీవ్రంగా గాయపడిన వారికి ప్రభుత్వం తరఫున మెరుగైన పూర్తి ఉచిత వైద్యం అందిస్తూనే తగిన ఆర్థికసాయం అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాకు చెందిన పేద దళిత కుటుంబాలు పక్క రాష్ట్రానికి వలసపోయి ఇంత ఘోర ప్రమా దానికి గురైతే, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గానీ, ప్రభుత్వం గానీ కనీసం స్పందించలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు సర్కార్ నుంచి నయాపైసా ఆర్థిక సాయం అందలేదని, సరైన వైద్యం అందక, చేతిలో డబ్బులేక దవాఖాన ల్లో క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎంకు సోయి లేకుండా పోయిందని మండి పడ్డారు. ఇదే జిల్లాలో ఇద్దరు మంత్రులున్నా, ఏ ఒక్క మంత్రి కూడా బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు.


విద్యుత్ సరఫరా చేయాలని రైతుల మహాధర్నా



నాగర్ కర్నూల్: నియోజకవర్గంలోని తిమ్మాజిపేట మండల రైతాంగానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు బుధవారం మహాధర్నా నిర్వహించారు. ధర్నాలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలకు పరిష్కారం చూపడంలో ఎందుకు విఫలమవుతోందని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో ఎందుకు పరిష్కరించడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.పంటలకు నీరు అందించాల్సిన కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా విధానాన్ని అమలు చేసిందని గుర్తు చేశారు.. రైతుల కష్టాలను ప్రభుత్వం పట్టించుకోకపోతే వారి పక్షాన నిలబడి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని గ్రామాల రైతులు, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

'ఎస్సారెస్పీ' విడుదలలో వివక్ష ఎందుకు?

- కరీంనగర్, చొప్పదండికి నీళ్లు ఇవ్వరా?: ఎమ్మెల్యే గంగుల
- రైతులతో కలిసి ఆందోళన
- అధికారులతో చర్చలు జరుపుతూనే గేట్లు ఎత్తి నీటి విడుదల



చొప్పదండి, అక్టోబర్ 14 : 'ఎస్సారెస్పీ నుంచి విడుదల చేసిన సాగునీటిని ఆయకట్టు పరిధిలో ఉన్న కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గ రైతులకు ఇవ్వరా? ఇక్కడి రైతులు చేసిన తప్పేంటి? ఎందుకీ వివక్ష?' అంటూ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెగ్యులేటరీ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయకపోతే కెనాల్ బ్రిడ్జిపై నుంచి దూకుతానని అధికారులను హెచ్చరించారు. కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల్లో పంటలు ఎండిపోతున్నా సాగునీటిని ఇవ్వకపోవడంపై ఆగ్రహిస్తూ బుధవారం చొప్పదండిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రైతులతో కలిసి గంగుల నిరసనకు దిగారు.ట్రాక్టర్‌లో రైతులను ఎక్కించుకొని స్వయంగా నడుపుకొంటూ చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయం సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. గంగుల పోలీస్, ఎస్సారెస్పీ అధికారులతో చర్చలు జరుపుతూనే రైతులతో కలిసి రెగ్యులేటరీ గేట్ల వద్దకు వెళ్లారు. ఓ వైపు రెగ్యులేటరీ గేట్లు ఎత్తుతూనే.. అధికారులతో చర్చలు జరిపి కాకతీయ కెనాల్‌లో దిగువకు 300 క్యూసెకుల నీటిని విడుదల చేశారు. రైతులందరికీ సమానంగా సాగునీటిని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు అధికా రులపై ఉన్నదని గంగుల సూచించారు. నీటి విడుదల నిలిపివేస్తే మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

గర్జన సభలో కేటీఆర్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వరాజ్య సాధన కోసం ఆనాడు సింగరేణి చేసిన పోరాటాలు త్యాగాలను గుర్తుచేస్తూనే.. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణిలో జరిగిన అభివృద్ధిని కార్మికులకు వివరించారు.ఇదే సమయంలో మూడేండ్లు కాంగ్రెస్ పాలనలో సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, కార్మికులకు జరుగుతున్న అన్యాయం, సింగరేణిని ప్రైవేటీకరణ కుట్రలు, వేల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నా సీబీఐ విచారణ చేయించకుండా బీజేపీ కొనసాగిస్తున్న చీకటి ఒప్పందం, తదితర అంశాలపై కార్మిక లోకానికి వివరించి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందని రుజువులతో వివరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే సింగరేణి ప్రైవేట్ బలిపీఠంపై ఉన్నదని పేర్కొన్నారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై బీజేపీ నాయకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆగడాలు, దోపిడీకి తెరపడి, సింగరేణి తిరిగి సిరుల గనులుగా మారాలంటే కేసీఆర్ ఒక్కరే శ్రీరామ రక్ష అని స్పష్టంచేశారు. కార్పొరేట్ గద్దల నుంచి కోడి తన పిల్లలను రక్షించుకున్నట్టు ప్రైవేట్‌రంగ సంస్థలను కాపాడుకున్నది కేసీఆర్ ఒక్కరేనని, ఆయనతోనే సింగరేణికి భద్రత ఉంటుందని తేల్చిచెప్పారు. అందుకే భవిష్యత్తులో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కార్మిక లోకానికి కేటీఆర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.సింగరేణి కార్మికులకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాదు.. ఉద్యమాలు కూడా ఉత్పత్తి చేయగలరని కేటీఆర్ పేర్కొన్నారు. 'చరిత్ర నిండా కార్మికుల కష్టం ఉన్నది. నల్లబొగ్గుకు నెత్తురు అద్ది ప్రాణాలు కోల్పోయిన వాళ్లు ఉన్నరు. చీకటి గుహల్లో రక్త తర్పణం చేసిన వాళ్లు ఉన్నరు. ఎన్నో త్యాగాలు చేసిన కార్మిక కుటుంబాలు నా కంటే మీకే బాగా తెలుసు. చావుతో సావాసం చేసే కార్మికులు ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నారా అంటే.. అది మన సింగరేణిలోనే ఉన్నారని గర్వంగా చెప్పుకోవచ్చు.. మీకు బొగ్గు ఉత్పత్తి చేయడమే కాదు.. ఉద్యమాలు ఉత్పత్తి చేయడమూ తెలుసు.. మీ అందరికీ తెలుసు ఉత్పత్తిలో మొనగాళ్లు మీరు.. ఉద్యమాల్లో కూడా మొనగాళ్లు మీరు. కేసీఆర్ పిలుపు ఇస్తే 35 రోజుల పాటు ఒకసారి, 7రోజుల పాటు మరోసారి మొత్తం 42రోజుల పాటు ఒక్క పెళ్ల రాకుండా మీరు తిరుగబడితే.. దక్షిణాది రాష్ట్రాలు మొత్తం చిమ్మ చీకట్లో ఉన్న సంగతి ఎవ్వరూ మర్చిపోలేరు' అని చెప్పారు. నాడు కేసీఆర్ జంగ్ సైరన్ ఊదితే సింగరేణి గడ్డ అండగా ఉన్నదని గుర్తుచేశారు.

రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి

ఒక్క ఏడాది ఏడాదిన్నర కష్టపడండి. మీ అందరినీ కాపాడుకునే బాధ్యత మాది. ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా మేమంతా మీకు అండగా ఉంటాం. మిమ్మల్నందరినీ కాపాడుకునే బాధ్యత మాది.. కచ్చితంగా గద్వాల్‌లో మీ అందరు కోరుకున్న నాయకుడినే ఎమ్మెల్యేగా ఎన్నుకుందాం.. దగ్గరుండి గెలిపించుకుందాం. తప్పకుండా మీ అందరి కష్టాలు తీర్చే బాధ్యత మన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తీసుకుందామన్నారు.

అఖిలేష్ యాదవ్‌కు షాక్..

కూడా ఎస్పీ నుంచి బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితమే అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ నుంచి కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎస్పీలో చేరబోతున్నట్లు ప్రకటించారు.కానీ, పరిస్థితి చూస్తుంటే మాత్రం ఎస్పీ నుంచి ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేలానే కనిపిస్తోంది. మరోవైపు ఎస్పీ.. కాంగ్రెస్‌తో పొత్తు కోసం ప్రయత్నిస్తోంది. కానీ, సీట్ల పంచాయితీ మాత్రం తేలడం లేదు. అయితే, బీజేపీలో ఎమ్మెల్యేల చేరిక ప్రభావం ఎస్పీపై ఎంతవరకు ఉంటుందో చూడాలి. యూపీలో వరుసగా రెండుసార్లు యోగి ఆదిత్యనాథ్ అధ్వర్యంలోని బీజేపీ అధికారం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా గెలిచి యూపీలో హ్యాట్రిక్ విజయం నమోదు చేయాలని బీజేపీ భావిస్తోంది.

బ్లూ డ్రమ్ మర్డర్ కేసు

వెలువరించారు. ఈ కేసు విచారణ గత సెప్టెంబర్ 30న పూర్తికాగా.. నిందితులు ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లా నేరానికి పాల్పడ్డట్లు తేలింది. దేశంలో సంచలనం సృష్టించిన మీరట్, బ్లూడ్రమ్ మర్డర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితులు ఇద్దరికీ మరణశిక్ష విధిస్తూ మీరట్‌కు చెందిన జిల్లా కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. ఈ మేరకు జిల్లా కోర్టు జడ్జి అరవింద్ కుమార్ మిశ్రా తీర్పు వెలువరించారు. ఈ కేసు విచారణ గత సెప్టెంబర్ 30న పూర్తికాగా.. నిందితులు ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లా నేరానికి పాల్పడ్డట్లు తేలింది.

తెలంగాణ అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్.. సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త విజన్!



హైదరాబాద్, అక్టోబర్ 14: 'సమాఖ్య' అనే పదానికి సమాజంలో ఎంతో బలం ఉందని, ప్రాచీన కాలంలో వస్తు మార్పిడి విధానం నుంచి మొదలైన వ్యాపార పద్ధతులు నేటి ఆధునిక యుగంలోనూ సమాఖ్యల ద్వారానే సరికొత్త మార్పులను అందిపుచ్చుకుంటున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. నూతన తరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే ఉన్నత లక్ష్యంతో 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. 'సమాఖ్య' అనే పదానికి సమాజంలో ఎంతో బలం ఉందని, ప్రాచీన కాలంలో వస్తు మార్పిడి విధానం నుంచి మొదలైన వ్యాపార పద్ధతులు నేటి ఆధునిక యుగంలోనూ సమాఖ్యల ద్వారానే సరికొత్త మార్పులను అందిపుచ్చుకుంటున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. నూతన తరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే ఉన్నత లక్ష్యంతో 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. శ్రీశైలం =ుు హైదరాబాద్-విజయవాడ చీ-65 విస్తరణపై శుభవార్త చెప్పిన మంత్రి! వ్యాపార, రాజకీయ రంగాల్లో మున్నూర కాపుల పాత్ర సినిమా, రాజకీయ,వ్యాపార రంగాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు, పారిశ్రామికవేత్తలు వివిధ హోదాల్లో విశేషంగా రాణించారని సీఎం రేవంత్ కొనియాడారు. ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాకుండా సమాజానికి ఆదర్శంగా నిలిచారని, వారి విజయగాథలను సమాఖ్య నిక్షిప్తం చేసి నవతరానికి స్ఫూర్తిగా అందించాలని ఆయన సూచించారు. 2047 నాటికి స్వతంత్ర భారతం 100 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న 'వికసిత్ భారత్' సాధనకు రాష్ట్రాల సహకారం ఎంతో అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలి.. అభివృద్ధి విషయంలో అందరం కలిసికట్టుగా పనిచేయాలి. అందుకే 2025లోనే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా ప్రభుత్వ సంకల్పం" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకునేందుకు రాష్ట్రాన్ని మూడు ప్రధాన భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. 2047 నాటికి స్వతంత్ర భారతం 100 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న 'వికసిత్ భారత్' సాధనకు రాష్ట్రాల సహకారం ఎంతో అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలి.. అభివృద్ధి విషయంలో అందరం కలిసికట్టుగా పనిచేయాలి. అందుకే 2025లోనే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా ప్రభుత్వ సంకల్పం" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకునేందుకు రాష్ట్రాన్ని మూడు ప్రధాన భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా తెలంగాణ ప్రస్తుతం భారత జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దాన్ని 10 శాతానికి పెంచేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. "400 ఏళ్ల క్రితమే దేశ విదేశీ పారిశ్రామికవేత్తలకు చార్మినార్ ఎలాగైతే ల్యాండ్ మార్క్‌గా నిలిచిందో, ఆధునిక యుగంలో వ్యాపారాలకు హైటెక్ సిటీ ఆ స్థాయి ల్యాండ్ మార్క్‌గా మారింది. మన వాళ్లు కేవలం కార్పొరేట్ కంపెనీలకు సేవలు అందించే స్థాయికే పరిమితం కాకుండా, స్వయంగా పెట్టుబడులు పెట్టి గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి" అని పిలుపునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యత ప్రపంచంలో మహిళల భాగస్వామ్యం ఎక్కడ ఎక్కువగా ఉందో అదేశాలే ఆర్థికంగా బలపడ్డాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం రూ. 61,000 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను అందించినట్లు తెలిపారు.ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లలో మహిళలను యజమానులను చేశామని పేర్కొన్నారు. సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా యువతతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఫ్లైఓవర్ల కింద విద్యుత్ సబ్ స్టేషన్లు

హైదరాబాద్, అక్టోబర్ 14: ముషీరాబాద్ బస్‌డిపో సమీపంలోని నాయిని నరసింహారెడ్డి స్టీల్ బ్రిడ్జి కింద 33/11 కేవీ ఇండోర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఈ చర్చకు కేంద్రంగా మారింది. ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ పిల్లర్లు 63,64 మధ్య స్థలాన్ని పరిశీలించిన అధికారులు, అక్కడ రెండు 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యంతో మోడల్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు. అదే విధంగా నగరంలోని క్యూర్ పరిధిలో సాంకేతికంగా అనువైన ఫ్లైఓవర్ల కింద 8-10 మోడల్ కాంపాక్ట్ ఇండోర్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందుకోసం ఐదు గురు సభ్యులతో కూడిన కమిటీ కూడా అధ్యయనం చేసినట్లుగా తెలిసింది. అన్ని భద్రతా ప్రమాణాలతో కూడిన అనుమతులు పొందడంతో మొదలయ్యే వ్యవస్థ నిర్వహణ విషయం వరకు ఈ ప్రాజెక్టులోని ప్రతి అంశం చాలా సున్నితమైనది కాగా, ప్రజాభద్రతకు సంబంధించినది చాలా ముఖ్యమైనదిగా విద్యుత్ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా స్థలాల కొనుగోలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా చెబుతూ కాంపాక్ట్ సబ్‌స్టేషన్ ఒకటి ఏర్పాటు చేయడానికి రూ.8 నుంచి 10 కోట్లు ఖర్చుగా



అంచనా వేశారు. అదే సమయంలో ఐటీ కారిడార్‌లో భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని గచ్చిబౌలి, కొత్తగూడ పిల్లర్ నెంబర్ 59-61, కొండాపూర్ 8వ బెటాలియన్ పిల్లర్ నెంబర్ 2 నుంచి 3 మధ్యలో మూడు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు తెలిసిందిహైదరాబాద్‌లోని ఫ్లై ఓవర్ల కింద అనేక ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు, పార్కింగ్, పాదచారుల కదలికలు ఉంటాయి. సబ్‌స్టేషన్ నిర్వహణ, మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి వంటి పనులు చేపట్టాల్సి వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో తగినంత స్థలం, వాహనాల ప్రవేశం, సురక్షిత పని ప్రదేశం అవసరం. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్‌లు తిరిగే పరిస్థితులు అనుకూలంగా ఉండాలని నిపుణులు చెప్పారు. స్థలాల కొరత ఉన్నందుకే ఫ్లై ఓవర్ల కింద ఇండోర్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని సీఎండీ జితేష్ వీ పాటిల్ చెప్పినా ప్రజా భద్రత విషయంలో ప్రమాణాలు పాటిస్తున్నారా లేక హడావిడిగా పనులు పూర్తి చేసి భవిష్యత్‌లో సమస్య తలెత్తే ప్రమాదానికి అవకాశమిస్తారా అనే చర్చ జరుగుతోంది.విద్యుత్ సబ్‌స్టేషన్ లో అధిక వోల్టేజీ పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గేర్, కేబుళ్లు నిరంతరం పనిచేస్తుంటాయి. కాగా ఇలాంటి వ్యవస్థను ఫ్లై ఓవర్ల కింద ఏర్పాటు చేస్తే గాలి ప్రసరణ, ఉష్ణోగ్రత నియంత్రణ, నీరు చేరకుండా రక్షణ, అగ్నిమాపక సదుపాయాలు, విద్యుత్ లీకేజీ నివారణ, ఎమర్జెన్సీ ఎగ్జిట్, నిర్వహణ సిబ్బంది రాకపోకలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని కమిటీ సభ్యుడు ఒకరు అభిప్రాయపడ్డారు. వీటిపై కసరత్తు చేసినప్పటికీ కొన్ని అంశాలు తమకు ఇబ్బందిగానే ఉన్నాయని, తాము పరిశీలించిన అంశాలను యథాతథంగా సీఎండీకి చెప్పామని కమిటీ సభ్యులు తమ సన్నిహితుల వద్ద అంటున్నట్లు తెలిసింది.

ఫలించిన సింగిరెడ్డి వ్యూహం..

ఎట్టకేలకు పాలమూరు లిఫ్ట్ ప్రారంభం



మహబూబ్‌నగర్, అక్టోబర్ 14: : ఆది నుంచి రైతు పక్షాన పోరాటాలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రజా ప్రతి నిధుల వ్యూహాలు ఫలిస్తున్నాయి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రోడ్లపై పోరాటాలు చేస్తూనే మరోవైపు అధికార కాంగ్రెస్‌కు చేస్తున్నహెచ్చరికలతో ప్రభుత్వం దిగి వస్తుంది. పాలమూరు పంపులు ప్రారంభించాలని, నార్లపూర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతలకు అనుసంధానం చేసి ఎల్ నినో ఇబ్బందులు తొలగించాలని బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జిల్లా నాయకుల రైతుల తరుఫున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులు ప్రారంభించి రైతులను ఆదుకోకుంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలసి నార్లాపూర్‌ను ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేయడంతో ప్రభుత్వం దిగి వచ్చింది. బుధవారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులు ప్రారంభించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతుంది. నార్లాపూర్ రిజర్వాయర్‌లో 6.5 టీఎంసీల నీరు నిండేంత వరకు పంపులు ఆపొద్దని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కరెంట్ ఎందుకు కట్ చేస్తున్నారు?



- ఉత్పత్తి ఎందుకు పెంచడం లేదు?
- విద్యుత్తు సంక్షోభం, కరువుపై సమీక్షలో అధికారులపై ముఖ్యమంత్రి చిందులు
- స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీని సస్పెండ్ చేస్తానంటూ బెదిరింపులు
- విద్యుత్తు, తాగునీటి సంక్షోభం తప్పదని మరోమారు తేల్చిచెప్పిన సీఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబర్ 14: తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకానికి తెరలే పారు. విద్యుత్తు సంక్షోభానికి అధికారులను బాధ్యులను చేస్తూ, ప్రజలముందు తన తప్పేమీలేదని చాటుకునేందుకు ప్రయత్ని స్తున్నారు. ఎల్ నినోతో ఈ ఏడాది గడ్డు పరిస్థితులు తలెత్తే ప్రమాదమున్నదని ఆరు నెలల ముందే తెలిసినా సర్కార్ పట్టించుకోలేదు. నదులు నిండుగా పారుతున్నా నీటిని ఎత్తిపోయలేదు. కరెంట్ ఉత్పత్తిపైనా దృష్టి పెట్టలేదు.సర్కార్ నిర్లక్ష్యం ఫలితాన్ని ఇప్పుడు ప్రజలు అనుభవించాల్సి వస్తున్నది. నీళ్లు లేక పంటలు ఎండుముఖం పట్టాయి. ఎండాకాలం రాకముందే కరెంట్ కోతలతో ప్రజలు సతమతమవుతున్నారు. బొగ్గు సరఫరా లేక పవర్‌ప్లాంట్లు సామర్థ్యం మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేయలేకపోతున్నాయి. సంక్షోభం ముందురుతుం డడంతో అధికారులపై సీఎం చిందులు తొక్కుతున్నారు. తప్పంతా వారిదే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్తు సంక్షోభం, వర్షాభావ పరిస్థితులపై బుధవారం సీఎం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో విద్యుత్తు అంతరాయాలపై మండిపడ్డారు. విద్యుత్తు సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితిలో ఎందుకు మార్పు రాలేదని అధికారులను ఆరా తీశారు.విద్యుత్తు కొరత తలెత్తే ప్రమాదం ఉన్నదని తెలిసినా ఉత్పత్తి ఎందుకు పెంచడంలేదని అధికారులపై మండిపడ్డారు. బొగ్గు కొరత లేకుండా నైనీ, మహానది నుంచి బొగ్గు లింకేజీ ఏర్పాట్లు చేసినా యాదాద్రి ప్లాంట్‌లో సామర్థ్యం మేరకు విద్యుత్తు ఉత్పత్తి ఎందుకు జరుగడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏ ఒకరినీ ఉపేక్షించేది లేదని, స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీని సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. వెంటనే విద్యుత్తు అంతరాయాలకు కారణాలు తెలియజేయాలని ఆదేశించారు. సచివాలయంలో గురువారం సాయంత్రం 4 గంటలకు మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. సమావేశంలో ఎల్ నినో, రాష్ట్రంలో కరువు పరిస్థితులపై చర్చించనున్నారు.

'ల్యాంకో'కు బకాయిలపై 28 వరకు స్టే

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, అక్టోబర్ 14: ఏపీలోని ల్యాంకో కొండపల్లి పవర్ లిమిటెడ్ గతంలో సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించిన బకాయిల చెల్లింపుపై ఈ నెల 28 వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. బకాయిల వివాదంపై తెలంగాణ డిసమ్‌లు దాఖలు చేసిన అప్పీల్‌పై ఈ నెల 28న ఎలక్ట్రిసిటీ అప్పీలెట్ ట్రిబ్యునల్ విచారణ జరుపనున్న నేపథ్యంలో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం సవరించిన ఎస్‌వోపీని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించాలని, దాని ఆధారంగా 'ప్రాప్తి' పోర్టల్‌లో ల్యాంకో పెట్టిన ఇన్వాయిస్‌లను తొలగించాలని కోరుతూ హైకోర్టులో టీజీఎన్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై జస్టిస్ ఈవీ వేణుగోపాల్ బుధవారం విచారణ చేపట్టారు.



'ప్రాప్తి' పోర్టల్‌లోని ఇన్వాయిస్‌ల అమలును ఈ నెల 28 వరకు నిలిపివేస్తూ జస్టిస్ వేణుగోపాల్ మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు.

అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు షాక్



- పార్టీకి ఏడుగురు కౌన్సిలర్ల రాజీనామా.. జూపల్లి, మల్లు రవి తీరుకు నిరసన

అయిజ, అక్టోబర్ 14 : మున్సిపాలిటీలోని ఏడుగురు కౌన్సిలర్లు మూకుమ్మడిగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ఒంటెద్దు పోకడలకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు లేఖ రాశారు.బుధవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌తో కలిసి సమావేశమై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు కౌన్సిలర్లు షేక్షావలి ఆచారి, మద్దిలేటి, సులోచన, రాధమ్మ, యుగంధర్, సంతోషమ్మ, తబుసం తెలిపారు.

డిండి లిఫ్ట్‌ను రద్దు చేస్తే ఊరుకోం..

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నాంపల్లి, అక్టోబర్ 14: పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని స్పష్టంచేశారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని పెద్దాపురం చెరువు, మండల కేంద్రంలోని నాగులమ్మ చెరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు రద్దు చేయాలని చూస్తున్నదని, ఇది రద్దయితే మునుగోడులో నిర్మిస్తున్న కిష్టరామ్‌పల్లి, చర్లగూడెం ప్రాజెక్టులకు నీళ్లు రావడం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

మెదక్ జిల్లాలో హైవేపై లారీ బోల్తా



2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్!

హైదరాబాద్, అక్టోబర్ 14: జాతీయ రహదారిపై లారీ బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. మెదక్ జిల్లాలోని వల్లూరు--నార్సింగ్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘటనతో సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో అటుగా ప్రయాణిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.లారీ బోల్తా పడిన వెంటనే అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టకపోవడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి, బోల్తా పడిన లారీని పక్కకు తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, ఇతర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఆలస్యం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతీయ రహదారిపై ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించాలని వాహనదారులు కోరుతున్నారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కేంద్రం బ్రేక్..



● ప్రస్తుత అలైన్‌మెంట్‌తో ప్రాజెక్టుకు ఆమోదం కష్టమే!

హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంనుంచి అనుమతులు లభించకపోవడం చర్చనీయాంశంగామారింది. ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు సార్లు టెండర్లు పిలిచినా కేంద్రం ఆమోదం తెలపలేదు. అలైన్‌మెంట్ ఖరారయ్యే సమయంలో భారీగా భూముల కొను గోళ్లు జరిగా యంటూ ఫిర్యాదులు రావడంతోనే ప్రాజెక్టుపై ముందుకు వెళ్లడం లేదని కేంద్రం వెల్లడించినట్లు సమాచారం.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2024 డిసెంబర్‌లో తొలి సారి, 2025 నవంబర్‌లో రెండోసారి, 2026 మేలో మూడోసారి టెండర్లు పిలిచింది.ఈ ప్రక్రియకు కేంద్రప్రభుత్వం నుంచి అవసర మైన ఆమో దం లభించకపోవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించి 90 శాతం భూసేకరణ పూర్తయిందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ప్పటికీ, కేంద్రం నుంచి అనుమతులు రాకపోవడం సమస్యగా మారింది.ప్రాజెక్టు అలైన్‌మెంట్ ఖరారైన సమయంలో కొందరు భారీగా భూములు కొనుగోలు చేశారంటూ ఫిర్యాదులు అందినట్లు కేంద్రం తెలిపినట్లు సమాచారం. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న కేంద్రరోడ్డు రవాణా శాఖ ప్రాజెక్టును కేంద్ర మంత్రివర్గం ఆమోదానికి పంపకుండా నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను కొనసాగించినప్పటికీ, తుది అనుమతుల విషయంలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ప్రాజెక్టుకు ఆమోదం ఎందుకు లభించడం లేదనే విషయాన్ని తెలుసుకు నేందుకు రాష్ట్రం నుంచి అధికారుల బృందం కేంద్రా న్ని సంప్రదించినట్లు సమాచారం. ఈ సందర్భంగా అలైన్‌మెంట్ సమయంలో భారీగా భూముల కొనుగోళ్లు జరిగాయంటూ ఫిర్యాదులు వచ్చాయని, అందువల్ల ప్రస్తుత ప్రతిపాదనపై ముందుకు వెళ్లేందుకు సుముఖంగా లేమని కేంద్ర మంత్రిత్వ శాఖ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.భూసేకరణలో ఎక్కువ భాగం పూర్తయిందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ప్పటికీ, అలైన్‌మెంట్ చుట్టూ తలెత్తిన ఆరో పణలు ప్రాజెక్టుకు అడ్డంకిగా మారుతున్నాయి.ఈ పరిస్థితుల్లో ప్రస్తుత అలైన్‌మెంట్‌తోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం ఆమోదం లభించడం కష్ట మని నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. కేంద్రం తన వైఖరిని మార్చుకుంటుందా? లేక అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాల్సి వస్తుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

మందుబాబులకు షాక్..



● తెలంగాణలో ఫారిన్ లిక్కర్ ధరల పెంపు..!

హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణలో విదేశీ మద్యం ధరలు భారీగా పెరిగాయి. బ్రాండ్‌ను బట్టి ఫుల్ బాటిల్‌పై రూ.30 నుంచి రూ.100 వరకు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. సగటున 6 శాతం వరకు ధరల పెంపు ఉండగా, ఈ నెల 12వ తేదీ నుంచే కొత్త ధరలు అమల్లోకి వచ్చినట్లు అధికారిక సర్క్యులర్‌లో పేర్కొంది.రాష్ట్రంలో ప్రస్తుతం విక్రయిస్తున్న 352 విదేశీ మద్యం బ్రాండ్ల ధరలను ప్రభుత్వం సమీక్షించింది. టెండర్ కమిటీ సమర్పించిన నివేదిక, సిఫారసులను పరిశీలించిన అనంతరం ధరల సవరణకు ఆమోదం తెలిపింది. దీంతో ఆయా బ్రాండ్లను బట్టి మద్యం కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు భారం పడనుంది. అన్ని బ్రాండ్లకు ఒకే విధంగా ధరలు పెంచకుండా, బ్రాండ్‌ను బట్టి ధరలను సవరించారు. ఫుల్ బాటిల్‌పై కనిష్ఠంగా రూ.30 నుంచి గరిష్ఠంగా రూ.100 వరకు పెంపు ఉన్నట్లు సమాచారం. సగటున 6 శాతం వరకు ధరలు పెరగడంతో విదేశీ మద్యం కొనుగోలుదారులు ఇకపై అధిక మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

పోలీసుల దాడిలో వినికిడి శక్తి కోల్పోయిన విద్యార్థిని..



● ఢిల్లీ పోలీసులపై రాహుల్ గాంధీ ఆగ్రహం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: ఢిల్లీ పోలీసులపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహు ల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దారు ణంగా ప్రవర్తించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగమైన ఎన్ఎస్‌యూఐతో పాటు, ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులపై పోలీసులు తీవ్రంగా దాడి చేశారని రాహుల్ ఆరోపించారు. అందులోనూ మహిళా విద్యార్థులపై దాడి చేశారని, పోలీసుల దాడుల్లో గాయపడ్డ ఒక విద్యార్థినికి వినికిడి సమస్య ఎదురైందని రాహుల్ విమర్శించారు.మరో విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీ నామా చేయాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా బ్లాక్, సీజేపీ, ఆప్, ఇతర విద్యార్థి సంఘాలు ఢిల్లీలో కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం ఆందోళన చేసిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు దాడికి పాల్పడ్డారు. వీరిలో కేరళకు చెందిన అథిర అనే ఒక విద్యార్థినిపై దాడి జరగగా.. ఆమె ఒక చెవి వినికిడి శక్తి సమస్య ఎదుర్కొంటున్నట్లు రాహుల్ గాంధీ మీడియాకు తెలిపారు. ఆమె చెవిపై పోలీసులు దాడి చేయడం వల్ల ఒకవైపు వినికిడి శక్తి కోల్పోయిందన్నారు.గతంలో ఇలాగే, పోలీసుల దాడుల్లో కంటి చూపు కోల్పోయిన ఒక అబ్బాయిని చూపించానని, ఈసారి దాడుల్లో ఇంకొకరికి చెవుడు వచ్చిందని రాహుల్ ఆరోపించారు. బాధిత యువతిని రాహుల్ మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా బాధిత యువతి మీడియాతో మాట్లాడింది. తమను పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లారని, ఈ సమయంలో మహిళా పోలీసులు తమతో లేరని ఆరోపించారు. అలాగే, తమను తీసుకెళ్తున్న బస్సును కన్నాట్ పోలీస్ స్టేషన్ వద్ద ఆపి, తమపై వరుసగా దాడి చేశారని ఆమె పేర్కొన్నారు.కేరళకు చెందిన తాను ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకుంటున్నట్లు చెప్పారు. తమను అరెస్టు చేసి తీసుకెళ్తున్న బస్సులో మహిళా పోలీసు అధికారులే లేరని ఆరోపించారు. మరికొందరు విద్యార్థినులపై మహిళా కానిస్టేబుళ్లు దాడి చేసినట్లు రాహుల్ వివరించారు.

జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా రాహుల్, ప్రతిపక్షాల పిటిషన్

రిజిష్టర్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా బ్లాక్‌కు చెందిన 11 పార్టీలు కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖ లు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌కు సుప్రీంకోర్టు రిజిష్టర్ చేసి, విచారణకు స్వీకరిం చింది. దీని ప్రకారం అక్టోబర్ 26న కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది.సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా ఈ పిటిషన్‌కు ఒక రిట్ నెంబర్ రావడంతో, వరుస ప్రకారం విచారణ మొదలవుతుంది. ఈ పిటిషన్‌ను మొదట రాహుల్ గాంధీ, ఆ తర్వాత మరో 11 పార్టీలు కలిసి దాఖలు చేశాయి. ఆ తర్వాత టి.తిరుమవలవన్, సజ్జాద్ అహ్మద్ కిచ్లూ కలిసి పిటిషన్లో చేరారు. దీంతో ఈ పిటిషన్ దాఖలు చేసిన వారి సంఖ్య 13కు చేరింది. భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు, సర్‌లో అవకతవకలు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా వంటి అంశాలతో ఈ పిటిషన్ దాఖలైంది.అయితే, ఈ పిటిషన్‌లో 14 తప్పులు ఉన్నట్లు సుప్రీంకోర్టు రిజిష్ట్రీ తెలిపింది. దీంతో పిటిషనర్లకు సంబంధించి తగిన ధృవపత్రాలు సమర్పించాలని సంబంధిత న్యాయవాదికి సూచించింది. తగిన కోర్టు ఫీజు (రూ.220) కూడా చెల్లించలేదని తెలిపింది. అనంతరం వీటిని సరిదిద్దడంతో సుప్రీంకోర్టు కేసు రిజిష్టర్ చేసినట్లు తెలుస్తోంది.



డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమకారుడి కాల్చివేత..

● బుల్డోజర్లతో నిందితుడి ఇళ్లు కూల్చివేత


చండీఘడ్: పంజాబ్‌లోని మనసాలో మంగళవారం డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమకారుడి పర్వీందర్ సింగ్ జోతాను ఓ కెమిస్ట్ షాపు ఓనర్ తుపాకీతో కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఆ ఘ టన పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మెడికల్ షాపు ఓనర్ అశ్వనీ కుమార్‌ఇం టిని అధికా రులు బుల్డోజర్లతో ఇవాళ కూల్చివేశారు. పర్వీందర్‌ను చంపిన నిందితుడిని రాజస్థాన్‌లోని సలాసర్‌లో ఇవాళ అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం కాల్పులు జరిపిన తర్వాత నిందితుడు పరారీ అయ్యాడు. అతని కోసం గాలింపు చేపట్టారు. అతని కవల సోదరుడు విపిన్‌ను కూడా అరెస్టు చేశారు.నిషేధిత మందులను అమ్ముతున్నారని షాపు ఓనర్‌పై కుమార్ వాగ్వాదానికి దిగాడు. ఘర్షణ తీవ్రం కావడంతో నిందితుడు తుపాకీతో చంపేస్తాడు. ఈ ఘటనను నిరసిస్తూ మానసాలో భారీ ప్రదర్శనలు చేపట్టారు. న్యాయం దక్కేవరకు జోతా అంత్యక్రియలు నిర్వహించబోమన్నారు. అక్టోబర్ 15వ తేదీన బంద్ కోసం పిలుపునిచ్చారు.



కాక్రోచ్ జనతా పార్టీకి అమెరికా నుంచి నిధులు

సింగర్ మేరీ మిల్‌బెన్ ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: ఇండియాలోని కాక్రోచ్ జనతా పార్టీకి అమెరికాలో ఉన్న దాతలు భారీగా విరాళాలు అందిస్తున్నట్లు అమెరికా గాయని మేరీ మిల్‌బెన్ ఆరోపించారు. సైలెంట్‌గా ఉండాల్సిన సమయం ఇది కాదు అని, విచ్ఛిన్నకర స్ఫూర్తిని ఢీకొట్టేందుకు దేశంలోని యువత శాంతియుత నిరసన చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విపక్షాలతో పాటు సీజేపీ నేతలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో మిల్‌బెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. సీజేపీ నేత అభిజీత్ దీప్కేతో పాటు అతని పార్టీకి అమెరికన్లు విరాళాలు ఇస్తున్నారని, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఆ విరాళాలను అందిస్తున్నారని అమెరికన్ సింగర్ మిల్‌బెన్ తెలిపారు.ఇప్పుడు మౌనంగా ఉండాల్సిన సమయం కాదు అని, అందమైన దేశ యువత శాంతియుత రీతిలో విచ్ఛిన్నకర శక్తులతో పోరాడాలన్నారు. యువ దేశభక్తులారా, భయం వద్దు, మీ ప్రధాని.. భారత్‌కు 25 ఏళ్లు సేవ చేశారని, 12 ఏళ్లు ప్రధానిగా వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారని, విచ్ఛిన్నకర శక్తులకు ఆయన తలొగ్గరన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాతలకు ఓ ప్రత్యేక విధానం ఉంటుందని, ఎక్కడైనా కన్జర్వేటివ్ నేతల్ని టార్గెట్ చేస్తారని, అమెరికాలో చదువుకున్న వ్యక్తులను గుర్తించి, వారిని ర్యాడికలైజ్ చేసి, ఆయా దేశాలకు పంపిస్తారని, ఇక గందరగోళం, విధ్వంసం సృష్టించేందుకు ఫండింగ్ చేస్తారని, కానీ ఇప్పటి వరకు ఎవరూ సక్సెస్ కాలేదని, కానీ వాళ్లు అభివృద్ధికి, పరిపాలనకు అడ్డుపడుతుంటారని మిల్‌బెన్ తెలిపారు.ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను ఉన్నతంగా నిలిపేందుకు కౌంటర్‌గా ఓ ఉద్యమం అవసరం అవుతుందని అమెరికన్ సింగర్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో కొత్త గళం ఉద్భవించాలని, ఈనేలలో చదివిన వ్యక్తులు ముందుకు రావాలని, కాక్రోచ్ జనతా పార్టీ విచ్ఛిన్నర స్ఫూర్తిని శాంతియుతంగా దెబ్బతీయాలని, దీని కోసం ఈ దేశ యువత మేలుకోవాలని ఆమె అన్నారు.ఆఫ్రికన్-అమెరికన్ హాలీవుడ్ నటి, గాయని అయిన మిలిబెన్ ఇటీవల ఇండియాలో ఫేమస్ అయ్యారు. భారత జాతీయ గీతంతో పాటు ఓం జై జగదీశ హరే పాటలను ఆమె పాడారు. 2023లో ప్రధాని మోదీ అమెరికాలో టూర్ చేసినప్పుడు ఆ కార్యక్రమంలో మిలిబెన్ జనగణమణ పాడారు.



ఒడిశాలో రెండు తలలతో పుట్టిన మగ శిశువు



బెర్హంపుర్: ఒడిశాలో ఓ గర్భిణి రెండు తలల మగ శిశువుకు జన్మనిచ్చింది. కందమాల్ జిల్లాలోని బెర్హంపుర్‌లో ఉన్న ఎంకేసీజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ఆ బాబు పుట్టాడు. ఆస్పత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్‌లో ఆ చిన్నారిని చేర్చారు. పుట్టుకతోనే కలిసి పుట్టడాన్ని వైద్యభాషలో డిసెఫాలిస్ పారపగ్నస్ అని పిలుస్తారు. ఇలాంటి కేసుల్లో శిశువుల తలలు, మెడలు ఒకే శరీరానికి అతుక్కుని ఉంటాయి. శిశువుకు జన్మనిచ్చిన తల్లిది తుమిదిబంద్ ఏరియా. ఇక ఆ చిన్నారి తండ్రి ఓ రోజువారీ కూలీగా పనిచేస్తుంటాడు.ఆ జంటకు ఇది తొలి సంతానం. 32 వారాల గర్భం ద్వారా ఆ శిశువు జన్మించింది. ఆ బేబీకి ఓ కాళ్లు, చేతుల జోడీ ఉన్నది. పురుష మూత్రాశయం ఒక్కటే ఉంది. శిశువుకు చెందిన ఆరోగ్య పరిస్థితిపై ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. కవల పిల్లలు అతుక్కుని పుట్టడం చాలా అరుదైన అంశమని, 3 లక్షల జననాల్లో ఒక్కరు ఇలా పుడుతారని అంచనా వేస్తున్నారు.గతంలో ఒడిశాలో జాగా, కాలియా అనే ఇద్దరు కూడా అతుక్కుని పుట్టారు.


గొల్లపల్లిలో ఉత్తరప్రదేశ్ వాసి దారుణ హత్య

కూలీల మధ్య తీవ్ర ఘర్షణ.. పవన్ సింగ్ మృతి
ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో దారుణ హత్య ఘటన కలకలం రేపింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవన్ సింగ్ అనే వ్యక్తి హత్యకు గురైనట్లు సమాచారం. స్థానికంగా కూలీల మధ్య తలెత్తిన తీవ్ర గొడవ హత్యకు దారితీసినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో గొల్లపల్లి గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.

పవన్ సింగ్ హత్యకు గల అసలు కారణాలు ఏమిటి? కూలీల మధ్య గొడవకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టాల్సి ఉంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు, నిందితుల వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో విధులు నిర్వహించాలి..

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..
- జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించాలి..
- జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు.

బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఆయా కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కేసులో నిర్దిష్ట కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని,అదే సమయంలో సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.




ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బంది పనితీరు, ప్రవర్తన, విధుల నిర్వహణతో పాటు వారి కదలికలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని,అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్దిష్ట గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు, కోర్టు విచారణకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.

జిల్లాలో దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, జూదం ,అక్రమ ఇసుక రవాణా, అక్రమ పిడియాస్ రైస్ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలను ముందస్తుగా అరికట్టడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌ను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



పాత డీసీపీయూ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి..



- హైదరాబాద్‌లో 33 జిల్లాల DCPU సిబ్బంది ధర్నా – ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (DCPU)లో గత ఎనిమిది సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేసిన పాత సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన DCPU సిబ్బంది హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ నిరసనలో సుమారు 200 మంది పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి ఓజ్జా, IAS కి అందజేశారు.

ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత ఎనిమిదేళ్లుగా బాలల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మికుల గుర్తింపు, ఆపదలో ఉన్న పిల్లలకు రక్షణ, అనాథలు మరియు నిరాదరణకు గురైన బాలలకు సహాయం వంటి కీలకమైన సేవలను పాత DCPU సిబ్బంది అందించారని తెలిపారు. ఇంతకాలం అనుభవంతో సేవలందించిన సిబ్బందిని విధుల నుంచి తొలగించడం వల్ల వారు ఆర్థికంగా, కుటుంబపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాత సిబ్బందిని తొలగించి వారి స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టడంపై నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నియామకాల్లో నిబంధనలు పాటించలేదని వారు ఆరోపిస్తూ, నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన పాత సిబ్బందికి తిరిగి ఉద్యోగావకాశాలు కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే, జనగామ జిల్లాలో పాత సిబ్బందికి అవకాశం కల్పించేలా అక్కడ జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి, గతంలో విధులు నిర్వహించిన సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో ప్రధానంగా మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలగించబడిన పాత DCPU కాంట్రాక్ట్ సిబ్బందిని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.

పాత సిబ్బంది స్థానాల్లో జరిగిన కొత్త నియామకాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలి. అర్హులైన పాత సిబ్బందికి తిరిగి ఉద్యోగావకాశాలు కల్పించాలి.

జనగామ జిల్లాలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి, అక్కడ గతంలో విధులు నిర్వహించిన పాత సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.

బాలల పరిరక్షణ రంగంలో దీర్ఘకాలిక అనుభవం కలిగిన సిబ్బంది సేవలను ప్రభుత్వం గుర్తించాలని, వారి అనుభవాన్ని వినియోగించుకోవడం ద్వారా బాలల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని నిరసనకారులు పేర్కొన్నారు.

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి, తొలగించబడిన పాత సిబ్బందికి న్యాయం చేయడంతో పాటు, కొత్త నియామకాలపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, తమకు తిరిగి ఉద్యోగావకాశాలు కల్పించాలని ధర్నాలో పాల్గొన్న DCPU సిబ్బంది డిమాండ్ చేశారు.





ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు..

-ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహణ
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15.10.2026 (గురువారం), 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు (అంటే జాబితాలో చేరని వారు) మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకునే యువకులు ఈ నిర్దేశిత కేంద్రాలను సందర్శించి, ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 'ఫారం-6' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పైన పేర్కొన్న రోజుల్లో సంబంధిత బీ ఎల్ ఓ లు బీ ఎల్ ఏ లు ఆయా నిర్దేశిత కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15.10.2026 (గురువారం), 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.

కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

కారు ఢీకొని యువకుడు అక్కడిక్కడే మృతి!

బలగం టీవీ, తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో బుధవారం ఉదయం విషాద సంఘటన చోటుచేసుకుంది. రాజీవ్ రహదారిపై వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు.

ప్రమాదం జరిగిన వివరాలు

అలుగునూర్ డివిజన్‌కు చెందిన వీర్ల సదాలింగం అనే యువకుడు బుధవారం ఉదయం అలుగునూర్ చౌరస్తా సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్లే రహదారిని దాటేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో కరీంనగర్ వైపు అతివేగంగా వెళ్తున్న కారు సదాలింగంను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆయన రోడ్డుపై ఎగిరిపడటంతో తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

సమాచారం అందుకున్న తిమ్మాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి అకాల మరణంతో అలుగునూర్ గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

జగిత్యాల జిల్లాలో విషాదం

వ్యవసాయ బావిలో పడి ఇద్దరు వలస కార్మికులు మృతి!

బలగం టీవీ, జగిత్యాల

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో బుధవారం వేకువజామున తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

ప్రమాదం జరిగిన తీరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన ఆనంద్ బాబు (23), సంజీవ్ (22) అనే ఇద్దరు యువకులు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేసేందుకు ఈ వారంలోనే చింతకుంట గ్రామానికి వలస వచ్చారు. మంగళవారం రాత్రి పని ముగించుకున్న అనంతరం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. అక్కడ మద్యం సేవిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి బావిలో పడిపోవడంతో ఈ దుర్ఘటన జరిగిందని స్థానికులు గుర్తించారు.

పోలీసుల దర్యాప్తు

సమాచారం అందుకున్న ఎస్సై రవి కిరణ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను వెలికితీసి వివరాలు సేకరిస్తున్నారు. ఉపాధి కోసం వలస వచ్చి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

శంకరపట్నంలో వృద్ధ దంపతుల ఇంట్లో చోరీకి విఫలయత్నం..

నిందితుడిని పట్టుకున్న గ్రామస్తులు!

బలగం టీవీ, శంకరపట్నం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని చింతలపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేసిన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన పల్లె సంజీవరెడ్డి, లక్ష్మీ అనే వృద్ధ దంపతులు నివాసం ఉంటున్న ఇంట్లోకి దుండగులు చొరబడేందుకు ప్రయత్నించారు. తమ కుమారుడు హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, తాము మాత్రం స్వగ్రామంలోనే ఉంటున్నట్లు బాధితులు తెలిపారు.

చోరీ యత్నం జరిగిందిలా..

మంగళవారం రాత్రి పక్కా ప్రణాళికతో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు వృద్ధ దంపతుల ఇంట్లోకి చొరబడేందుకు యత్నించారు. గునపంతో ఇంటి తలుపులను పెకిలించే ప్రయత్నం చేయగా శబ్దం రావడంతో వృద్ధ దంపతులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఇంటిలోని మరో గదిలోకి వెళ్లిన వృద్ధుడు మొబైల్ ఫోన్ ద్వారా గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. అయితే పోలీసులు సమాచారం ఇచ్చినా ఆలస్యంగా వచ్చారని గ్రామస్తులు ఆరోపించారు. స్థానికులు వెంటనే ఇంటి పరిసరాలకు చేరుకోవడంతో నలుగురు దుండగుల్లో ముగ్గురు పరారవగా, మరొకరిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

భయం గుప్పిట్లో మండల ప్రజలు

గత కొన్ని రోజులుగా శంకరపట్నం మండలంలో వరుస చోరీలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న ఓ టిఫిన్ సెంటర్‌లో నాలుగు రోజుల క్రితం చోరీ జరగగా, కేశవపట్నం గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ పంపుసెట్లు కూడా చోరీకి గురైంది. వరుస ఘటనలతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అసలే బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో దొంగలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉన్నందున, పోలీసులు గస్తీని పెంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన దీక్ష..

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్!

బలగం టీవీ, జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు నిరసన దీక్ష చేపట్టారు. ఎన్‌హెచ్‌ఎం జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా ఉద్యోగులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో తమ చేత రాత్రింబవళ్లు ఎక్కువ పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధాన డిమాండ్లు మరియు ఆవేదన

ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పని వేళలు ఉన్నప్పటికీ, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పనులు చేయాల్సి వస్తోందని ఉద్యోగులు వాపోయారు. తమను రెగ్యులరైజ్ చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదని స్పష్టం చేస్తూ, ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

దీంతో పాటుగా ప్రధాన డిమాండ్లుగా..

బోనస్‌తో పాటు లాయల్టీని చెల్లించాలి.

పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలి.

జీవో నంబర్ 60, జీవో నంబర్ 1195 ప్రకారం పెంచిన వేతనాలతో పాటు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలి.

ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు హెచ్చరించారు.



గ్రీన్‌లాండ్‌లో భారీ చమురు, ఖనిజాల అన్వేషణ అంటూ ట్రంప్ ప్రకటన..

అంత తేలిక కాదంటున్న నిపుణులు!

బలగం టీవీ, వాషింగ్టన్

తమ సరికొత్త గ్రీన్‌లాండ్‌లో భారీ ఎత్తున చమురు, గ్యాస్ మరియు ఖనిజాల అన్వేషణ త్వరలో ప్రారంభం కానుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే దశాబ్దాలుగా ఎన్నో కంపెనీలకు అంతుచిక్కని ఈ ఆర్కిటిక్ ద్వీపంలో వనరుల వెలికితీత అంత సులభం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ట్రంప్ ప్రకటన వెనుక అసలు కారణాలు

అమెరికాలో త్వరలో జరగనున్న మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో, కొనసాగుతున్న ఇరాన్ యుద్ధం కారణంగా పెరిగిన ఇంధన ధరలతో అల్లాడిపోతున్న అమెరికన్ ఓటర్లను ఆకట్టుకునేందుకే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. డెన్మార్క్‌కు చెందిన స్వయంపాలిత ప్రాంతమైన గ్రీన్‌లాండ్‌లో ఎలాంటి అన్వేషణ హక్కులు లేనప్పటికీ, ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

CBC+ 1

వాస్తవ పరిస్థితులు ఇవిగో..

గ్రీన్‌లాండ్‌లో వాతావరణం అత్యంత కఠినంగా ఉండటం, తగిన మౌలిక వసతులు కొరవడటం వల్ల గతంలో ఎన్నోసార్లు కంపెనీలు చేపట్టిన అన్వేషణలు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయి. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా గ్రీన్‌లాండ్ పార్లమెంట్ 2021లోనే కొత్త చమురు, గ్యాస్ లైసెన్సుల జారీని పూర్తిగా నిషేధించింది. అరుదైన ఖనిజాలు రాళ్లలో కూరుకుపోయి ఉండటం, సముద్రం కింద ఉన్న ఇంధన నిల్వలు మందపాటి ఆర్కిటిక్ మంచుతో కప్పి ఉండటం వల్ల వీటిని వెలికితీయడం అంత ఆశామాషీ కాదని స్థానిక పార్లమెంట్ ప్రతినిధి నాజా హెచ్. నాథన్‌సెన్ స్పష్టం చేశారు.

గ్రీన్‌లాండ్‌తో భద్రతా ఒప్పందాలు కుదిరినప్పటికీ, అది కేవలం అమెరికా సైనిక స్థావరాల విస్తరణకు, వ్యూహాత్మక రక్షణకు మాత్రమే వర్తిస్తుందే తప్ప వనరుల తవ్వకాలకు కాదని స్పష్టమవుతోంది.



విమానం కూలి ఆరుగురి మృతి

మృతుల్లో ఓ చిన్నారి.. వాతావరణ పరిస్థితులపై దర్యాప్తు

బలగం టీవీ, హైదరాబాద్

అమెరికాలోని విస్కాన్సిన్ డెల్స్ సమీపంలో మంగళవారం రాత్రి చిన్న విమానం కూలిన ఘటనలో ఓ చిన్నారితో సహా ఆరుగురు మృతి చెందారు. సాక్ కౌంటీ షెరీఫ్ విభాగం తెలిపిన వివరాల ప్రకారం.. ఆరుగురు ప్రయాణించే సామర్థ్యం ఉన్న సింగిల్ ఇంజిన్ విమానం కెన్నోషా నుంచి మెనోమనీకి వెళ్తుండగా డెల్లోనా పట్టణంలోని మిర్రర్ లేక్ స్టేట్ పార్క్ సమీపంలో అటవీ ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వర్షం కురుస్తుండగా, ఉరుములతో కూడిన వాతావరణం నెలకొంది.

విమానం 24 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా మంచు పేరుకుపోతున్నట్లు పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం ఇచ్చి కిందికి దిగేందుకు అనుమతి కోరినట్లు జాతీయ రవాణా భద్రతా మండలి (ఎన్‌టీఎస్‌బీ) తెలిపింది. అనుమతి లభించిన అనంతరం విమానం కుడివైపు తిరుగుతూ వేగంగా కిందికి దిగిందని, ఆ తర్వాత విమానంతో సంబంధాలు, సమాచార సంకేతాలు నిలిచిపోయాయని పేర్కొంది.

ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విమానంలో ప్రయాణిస్తున్న ఐదుగురు పెద్దలు, ఒక చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రమాదానికి ముందు పైలట్ సమీపంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్‌తో మాట్లాడినట్లు పోలీసులు తెలిపారు. ఆ సంభాషణలను పరిశీలిస్తున్న అధికారులు, వాతావరణ పరిస్థితులు ప్రమాదానికి కారణమయ్యాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విమానం కూలిన ఘటనలో నేలపై ఉన్నవారికి ఎలాంటి గాయాలు కాలేదని, భవనాలకు నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. మృతుల వివరాలను వెంటనే వెల్లడించలేదు. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ఎన్‌టీఎస్‌బీ సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి.



జర్మనీలో ఘోర అగ్నిప్రమాదం

ముగ్గురు భారతీయ జాతీయులు మృతి.. అనుమానాస్పద వ్యక్తి అరెస్ట్!

బలగం టీవీ, లండన్

జర్మనీలోని బోచుమ్ నగరంలో జరిగిన ఓ నివాస భవన అగ్నిప్రమాదంలో ముగ్గురు భారతీయ జాతీయులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు జర్మన్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ 'డబ్ల్యూడీఆర్' (WDR) బోచుమ్ పోలీసుల సమాచారం ఆధారంగా బుధవారం వెల్లడించింది.

మృతుల వివరాలు మరియు ప్రమాద తీరు

మృతి చెందిన వారిలో 25, 27 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు మహిళలు, 26 సంవత్సరాల యువకుడు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే వారి పేర్లు, స్వస్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. ఈ ప్రమాదంలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడగా, వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. బోచుమ్ నగరంలోని హాఫ్‌స్టెడ్ ప్రాంతంలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో మంగళవారం తెల్లవారుజామున 4.15 గంటల ప్రాంతంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది.

మెట్లున్న ప్రాంతం గుండా మంటలు వేగంగా పైకి ఎగిసిపడటంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అగ్నిమాపక సిబ్బంది టర్న్‌టేబుల్ నిచ్చెనలు, సేఫ్టీ కుషన్ల సహాయంతో పలువురిని రక్షించారు. అయితే రెండో అంతస్తులోని ఒక ఫ్లాట్‌లో ఉన్న ముగ్గురు భారతీయులు ఊపిరాడక అక్కడిక్కడే మృతి చెందారు.

అనుమానాస్పద వ్యక్తి అరెస్ట్ - ఉద్దేశపూర్వక నిప్పంటించినట్లు అనుమానం

ఈ అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ వంటి సాంకేతిక కారణాలు లేవని దర్యాప్తు అధికారులు స్పష్టం చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి అదే భవనానికి చెందిన 41 ఏళ్ల రొమేనియా జాతీయుడిని పోలీసులు హత్య కేసు కింద అరెస్ట్ చేశారు. హోమిసైడ్ స్క్వాడ్ అధికారులు నిందితుడిని విచారిస్తున్నారు. నిప్పంటించడం వెనుక అసలు కారణాలపై పోలీసులు కూలంకషంగా దర్యాప్తు జరుపుతున్నారు.

పోప్ లియో-14కి ఊపిరితిత్తుల క్యాన్సర్ శస్త్రచికిత్స విజయవంతం

ఆరోగ్యం నిలకడగా ఉందని వాటికన్ వెల్లడి!

బలగం టీవీ, వాటికన్ సిటీ

రోమన్ క్యాథలిక్ క్రైస్తవ మతగురువు పోప్ లియో-14 ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు వాటికన్ అధికారికంగా ప్రకటించింది. రోమ్‌లోని గెమెల్లి ఆస్పత్రి వైద్యులు ఆయనకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి, కుడి ఊపిరితిత్తి దిగువ భాగాన్ని తొలగించారు. సర్జరీ తర్వాత నిర్వహించిన పరీక్షల్లో అది క్యాన్సర్‌గా నిర్ధారణ అయినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని మెడికల్ బులెటిన్‌లో పేర్కొన్నారు.

సుదీర్ఘ శస్త్రచికిత్స మరియు వైద్యుల ప్రకటన

మంగళవారం జరిగిన ఈ శస్త్రచికిత్స దాదాపు 3 గంటల పాటు కొనసాగగా, ప్రధాన సర్జరీ మాత్రం సుమారు 90 నిమిషాల పాటు సాగింది. ప్రాథమిక దశలోనే గడ్డను తొలగించడం వల్ల చికిత్స ఫలితం అద్భుతంగా ఉంటుందని వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా, అడెనోకార్సినోమా అనేది అత్యంత సాధారణమైన క్యాన్సర్ రకమని, త్వరగా నయమయ్యే అవకాశం ఉందని లోంబార్డి కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్‌కు చెందిన ఊపిరితిత్తుల క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ స్టీఫెన్ తెలిపారు.

రద్దయిన అధికారిక సమావేశాలు - పర్యటనలపై నీలి నీడలు

సాధారణ అనస్థీషియాతో జరిగిన ఈ సర్జరీ అనంతరం పోప్ సుమారు వారం రోజుల పాటు ఆస్పత్రిలోనే విశ్రాంతి తీసుకోనున్నారు.



అక్టోబర్ 20 వరకు ఆయన అధికారిక సమావేశాలన్నింటినీ వాటికన్ రద్దు చేసింది. శస్త్రచికిత్స తర్వాత 3 వారాలు విమాన ప్రయాణాలు చేయకూడదని వైద్యులు సూచించారు. ఆయన కోలుకునే తీరును బట్టి నవంబర్ 6 నుంచి 17 వరకు జరగాల్సిన ఉరుగ్వే, అర్జెంటీనా, పెరూ దేశాల పర్యటనలపై నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, గతేడాది మే నెలలో చరిత్రాత్మకంగా పోప్‌గా ఎన్నికైన తొలి అమెరికన్‌గా నిలిచిన ఆయన, త్వరగా కోలుకోవాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.

సౌదీ అరేబియాపై హుతీల తీవ్ర దాడి



అరామ్‌కో కాంపౌండ్‌లో అగ్నిప్రమాదం..

ఉద్రిక్తతలకు కేంద్రంగా పశ్చిమాసియా!

బలగం టీవీ, రియాద్

సౌదీ అరేబియా, హుతీ రెబల్స్ మధ్య జరుగుతున్న పోరుతో పశ్చిమాసియా మరోసారి భగ్గుమంది. సౌదీలోని ప్రముఖ చమురు దిగ్గజం 'అరామ్‌కో' కాంపౌండ్‌తో పాటు రాజధాని రియాద్‌ను లక్ష్యంగా చేసుకుని హుతీలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో అరామ్‌కో సంస్థకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనంలో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించినట్లు సౌదీ ఇంధన మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. సిబ్బంది అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనాయం జరగలేదని అధికారులు తెలిపారు.

రియాద్‌లో నలుగురికి గాయాలు.. ధ్వంసమైన ఇళ్లు

రాజధాని రియాద్‌తో పాటు రక్షిత ప్రాంతాలపై హుతీలు ప్రయోగించిన బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లను సౌదీ వైమానిక రక్షణ దళాలు గాల్లోనే అడ్డగించి కూల్చివేశాయి. అయితే కొన్ని ప్రాంతాలపై క్షిపణి శకలాలు పడటంతో నలుగురు (ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు, ఒక చిన్నారి) తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో సుమారు 15 నివాస గృహాలు పూర్తిగా ధ్వంసమైనట్లు సమాచారం. వరుస దాడిల నేపథ్యంలో అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు రియాద్‌కు రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేసుకున్నాయి.

సౌదీ ప్రతీకార దాడులు - హెచ్చరికలు

ఈ దాడులకు దీటుగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు యెమెన్ రాజధాని సనాలోని హుతీల అధీనంలో ఉన్న ఇంధన నిల్వ కేంద్రాలపై భారీ వైమానిక దాడులు జరిపాయి. దాడులకు ముందే పౌరులు ఆ ప్రాంతాలను ఖాళీ చేయాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, సౌదీ దాడులపై హుతీ మిలటరీ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ యహ్యా సారీ స్పందిస్తూ.. రియాద్‌పై మరింత తీవ్రమైన ప్రతీకార దాడులు ఉంటాయని హెచ్చరించారు. బాబ్ ఎల్-మండేబ్ జలసంధి ప్రాంతాన్ని హుతీలు ఆక్రమించుకోవడం వల్ల సముద్ర రవాణాకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, దీన్ని తిప్పికొట్టేందుకు సౌదీ అత్యవసర మంత్రివర్గ సమావేశం నిర్వహించి కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.

సౌదీ అరేబియా మరియు యెమెన్‌కు చెందిన హుతీ (Houthi) తిరుగుబాటుదారుల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతున్న పోరు పశ్చిమాసియా (Middle East) ప్రాంతంలో అత్యంత క్లిష్టమైన భౌగోళిక-రాజకీయ సంక్షోభంగా మారింది.

2022లో ఐక్యరాజ్యసమితి (UN) ఆధ్వర్యంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వల్ల కొంతకాలం ప్రశాంతత నెలకొన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఈ రెండు పక్షాల మధ్య దాడులు, ప్రతిదాడులు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి.

సౌదీ అరేబియాలో భారతీయ పౌరులకు అప్రమత్తత హెచ్చరిక

వైమానిక దాడుల వేళ ఇళ్లలోనే ఉండాలని రాయబార కార్యాలయం సూచన!

బలగం టీవీ, దుబాయ్

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, యెమెన్‌కు చెందిన హూతీ రెబల్స్ దాడుల నేపథ్యంలో సౌదీ అరేబియాలోని భారతీయ పౌరులకు భారత రాయబార కార్యాలయం అత్యవసర మార్గదర్శకాలు జారీ చేసింది. వైమానిక దాడుల ముప్పు ఉన్నందున పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది.

రాయబార కార్యాలయం ప్రధాన సూచనలు:

ఇళ్లలోనే ఉండాలి: వైమానిక దాడులు లేదా హెచ్చరికలు జారీ అయినప్పుడు పౌరులంతా సురక్షితంగా ఇళ్లకే పరిమితం కావాలి.

స్థానిక నిబంధనలు పాటించాలి: స్థానిక అధికారులు, ప్రభుత్వం జారీ చేసే భద్రతా ఆదేశాలను విధిగా అనుసరించాలి.

సోషల్ మీడియాలో వీడియోలు వద్దు: జరుగుతున్న పరిణామాలు లేదా దాడులకు సంబంధించిన వీడియోలు, వార్తలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని హెచ్చరించింది.

క్షతగాత్రుల వివరాలు మరియు సహాయక చర్యలు

గతంలో రియాద్ విమానాశ్రయంపై జరిగిన దా ంలో మృతి చెందిన భారతీయుడు మహమ్మద్ యూసఫ్ అలీ అంత్యక్రియలు అక్టోబర్ 12న రియాద్‌లో జరగ్గా, భారత రాయబారి స్వయంగా హాజరై నివాళులర్పించారు. ఈ దాడిలో గాయపడిన భారతీయ పౌరులకు స్థానిక ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం నలుగురు బాధితులు ఐసీయూలో చికిత్స పొందుతుండగా, మరికొందరు హెచ్‌డీయూ, సాధారణ వార్డుల్లో కోలుకుంటున్నట్లు ఎంబసీ వెల్లడించింది. ఇప్పటికే ముగ్గురు భారతీయులు డిశ్చార్జ్ అయ్యారు.

విమాన సర్వీసులు, వీసా నిబంధనలపై స్పష్టత

అక్టోబర్ 17 వరకు సౌదీ అరేబియాకు రాకపోకలు సాగించే పలు విమాన సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

విమానాలు అందుబాటులో లేక వీసా గడువు ముగిసినప్పటికీ పౌరులపై ఎటువంటి అదనపు జరిమానాలు విధించబోమని, పరిస్థితులు చక్కబడిన వెంటనే వీలైనంత త్వరగా స్వదేశానికి తిరిగి వెళ్లాలని సూచించారు.

అత్యవసర సహాయం కోసం రాయబార కార్యాలయం 24 గంటల కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తెచ్చింది.

సహాయక నంబర్లు:

టోల్ ఫ్రీ నంబర్ (సౌదీలో మాత్రమే): 8002471234

వాట్సాప్ (సందేశాల కోసం): +966-536216082

ఈమెయిల్: cw.riyadh@mea.gov.in

పాకిస్థాన్‌లో టీవీ లైవ్ కవరేజ్‌పై నిషేధం

బాంబు పేలుళ్లు, ఉగ్రదాడుల ప్రత్యక్ష ప్రసారాలు నిలిపివేయాలని 'పెంరా' ఆదేశాలు!

బలగం టీవీ, లాహోర్

పాకిస్థాన్‌లోని శాటిలైట్ టెలివిజన్ ఛానెళ్లు బాంబు పేలుళ్లు, కాల్పులు మరియు ఉగ్రవాద దాడులకు సంబంధించిన సంఘటనలను ప్రత్యక్ష ప్రసారం (లైవ్) చేయకూడదని ఆ దేశ ఎలక్ట్రానిక్ మీడియా రెగ్యులేటరీ అథారిటీ (PEMRA) కఠిన నిబంధనలను విధించింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే తీవ్రమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ మంగళవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది.

దాడుల ప్రత్యక్ష ప్రసారాలపై ఆంక్షలు

ఫిబ్రవరి 20, 2023 నాటి ఆదేశాలను గుర్తుచేస్తూ విడుదల చేసిన ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం.. ఎలాంటి వార్తలు, కరెంట్ అఫైర్స్, ప్రాంతీయ భాషా ఛానెళ్లు ఇటువంటి ప్రమాదకర సంఘటనలను లైవ్ టెలికాస్ట్ చేయకూడదని స్పష్టం చేశారు. ఇటీవల వాయవ్య ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో, పౌరులకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం మరియు భద్రతా విషయాలలో బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ చేయడంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

పెంరా జారీ చేసిన ముఖ్య నిబంధనలు:

ధృవీకరించిన సమాచారమే ప్రసారం చేయాలి: సంబంధిత ప్రభుత్వ శాఖలు లేదా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ధృవీకరించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే మీడియా ప్రసారం చేయాలి.

టైమ్-డిలే మెకానిజం అమలు: దాడుల కవరేజ్ సమయంలో హడావుడి ప్రసారాలు నివారించడానికి లైవ్ టెలికాస్ట్‌లో 'టైమ్-డిలే మెకానిజం'ను ప్రభావవంతంగా అమలు చేయాలి.

ఎడిటోరియల్ బోర్డుల ఏర్పాటు: చట్టాలు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ప్రతీ ప్రసార సంస్థ స్వతంత్ర ఎడిటోరియల్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలి.

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలు, 2018 నాటి సుప్రీంకోర్టు సూమోటో కేస్ తీర్పు, 2022 ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశాలను ఉటంకిస్తూ పెంరా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆదేశాలను పాటించని ఛానెళ్లపై 'పెంరా ఆర్డినెన్స్ 2002'లోని సెక్షన్లు 29A, 30, 33 కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది

విదేశీ విద్యార్థుల అడ్మిషన్ల ఆఫర్లను రద్దు చేస్తున్న బ్రిటీష్ విశ్వవిద్యాలయాలు!

బ్రిటన్ వీసా తిరస్కరణల ప్రభావం:

బలగం టీవీ, లండన్

బ్రిటన్ హోమ్ ఆఫీస్ వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో భారతీయ విద్యార్థులతో పాటు పలు దేశాల అంతర్జాతీయ విద్యార్థులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. హోమ్ ఆఫీస్ నిబంధనల భయంతో బ్రిటీష్ విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు ఇచ్చిన కోర్సు ఆఫర్లను ఉపసంహరించుకుంటున్నాయని 'ఫైనాన్షియల్ టైమ్స్' నివేదిక వెల్లడించింది.

కఠినతరం చేసిన వీసా నిబంధనలు

హోమ్ ఆఫీస్ కొత్త నిబంధనల ప్రకారం.. ఒక విశ్వవిద్యాలయం ఇచ్చిన ఆఫర్ల ఆధారంగా దరఖాస్తు చేసుకున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో 5 శాతానికి పైగా వీసా తిరస్కరణకు (Refusal) గురైతే, ఆ విశ్వవిద్యాలయం విదేశీ విద్యార్థులను చేర్చుకునే అర్హతను (స్పాన్సర్‌షిప్ లైసెన్స్) కోల్పోయే ప్రమాదం ఉంది. గతంలో ఉన్న 10 శాతం పరిమితిని 5 శాతానికి కుదించడంతో విశ్వవిద్యాలయాలు తమ లైసెన్సులను కాపాడుకోవడానికి ముందుజాగ్రత్తగా ఆఫర్ లెటర్లను ఉపసంహరించుకుంటున్నాయి. పాకిస్తాన్, నైజీరియా వంటి దేశాల నుంచి విదేశీ విద్యార్థుల వీసా మార్గాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే నెపంతో ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకుంది.

పెరిగిన వీసా ఉపసంహరణల శాతం

ఫైనాన్షియల్ టైమ్స్ సేకరించిన అధికారిక గణాంకాల ప్రకారం, ఈ ఏడాది తొలిత్రైమాసంలో బ్రిటన్ స్టడీ వీసా దరఖాస్తుల్లో ఉపసంహరణల శాతం 10.5 శాతానికి పెరిగింది. ఇది గత ఏడాది ఇదే సమయంలో 2.3 శాతంగా మాత్రమే ఉండేది.

పాకిస్తాన్: ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో పాకిస్తానీ విద్యార్థుల వీసా దరఖాస్తుల ఉపసంహరణ ఏకంగా 40.9 శాతానికి చేరుకుంది.

నైజీరియా: నైజీరియా దరఖాస్తుల ఉపసంహరణ 22.7 శాతానికి పెరిగింది.



భారత్: భారతీయ విద్యార్థుల దరఖాస్తుల ఉపసంహరణ గతంలో 1.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం 5.2 శాతానికి పెరిగింది.

యూనివర్సిటీస్ యూకే ఇంటర్నేషనల్ (UUKi) డైరెక్టర్ జేమీ ఆరోస్మిత్ స్పందిస్తూ.. వీసా ప్రాసెసింగ్ చాలా అసంబద్ధంగా, అంచనా వేయలేని విధంగా మారిందని, నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండేందుకు విశ్వవిద్యాలయాలు భారీ స్థాయిలో ఆఫర్లను రద్దు చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ నుంచి చేరికలను సుమారు 15 విశ్వవిద్యాలయాలు ఇప్పటికే పూర్తిగా నిలిపివేసాయి. అయితే, చైనా మరియు భారత్ వంటి తక్కువ వీసా తిరస్కరణ రేటు ఉన్న దేశాలపై విశ్వవిద్యాలయాలు దృష్టి సారించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌లో వెస్టిండీస్ జోరు



ఉప్పల్ టీ20లో భారత్‌పై విజయం..

2-2తో సమమైన సిరీస్!

బలగం టీవీ, హైదరాబాద్

క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన భారత్ - వెస్టిండీస్ నాలుగో టీ20 పోరులో కరీబియన్ జట్టు విజయం సాధించింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్‌పై వెస్టిండీస్ 24 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 5 మ్యాచ్‌ల సిరీస్ ప్రస్తుతం 2-2తో సమమైంది.

షాయ్ హోప్ సెంచరీ సునామీ.. భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన విండీస్

టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణయం తల్లక్రిందులైంది. వెస్టిండీస్ బ్యాటర్లు ఉప్పల్ పిచ్‌పై వీరవిహారం చేశారు. కెప్టెన్ షాయ్ హోప్ కేవలం 50 బంతుల్లోనే 9 సిక్సర్లు, 4 ఫోర్లతో అజేయంగా 102 పరుగులు సాధించి సెంచరీతో చెలరేగాడు. అతనికి తోడుగా షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (49 అజేయం), షిమ్రోన్ హెట్మెయర్ (33) రాణించడంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి ఏకంగా 247 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, అక్షర్ పటేల్ తలోవికెట్ పడగొట్టారు.

సంజు, నితీశ్ పోరాడినా నిరాశే.. కీమో పాల్ ఐదు వికెట్లు

భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియా ఆరంభంలో దూకుడుగా ఆడింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ కేవలం 23 బంతుల్లోనే 4 సిక్సర్లు, 6 ఫోర్లతో 56 పరుగులు చేసి అద్భుతమైన ఆరంభాన్నిచ్చాడు. అయితే మిగతా బ్యాటర్లలో నితీశ్ కుమార్ రెడ్డి (41), తిలక్ వర్మ (43) పోరాడినప్పటికీ, వెస్టిండీస్ బౌలర్ కీమో పాల్ ధాటికి భారత జట్టు క్రమంగా వికెట్లు కోల్పోయింది. కీమో పాల్ ఐదు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. చివరకు టీమిండియా 19.3 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌటైంది.

నిర్ణయాత్మక పోరుకు సిద్ధమైన బెంగళూరు

ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం కావడంతో, సిరీస్ విజేత ఎవో తేల్చే ఆఖరి మరియు ఐదో టీ20 మ్యాచ్ అక్టోబర్ 17న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది



21వ శతాబ్దపు అత్యుత్తమ బౌలర్ల జాబితాలో బుమ్రాకు మూడో స్థానం

బట్లర్, బ్రాడ్ ఎంపిక!

బలగం టీవీ, లండన్

భారత ఫాస్ట్ బౌలింగ్ దిగ్గజం జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించారు. 21వ శతాబ్దపు అత్యుత్తమ 10 మంది బౌలర్లలో బుమ్రా మూడో స్థానంలో నిలిచారు. ఇంగ్లండ్ క్రికెటర్లు జోస్ బట్లర్, స్టువర్ట్ బ్రాడ్ కలిసి నిర్వహించే 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' పోడ్‌కాస్ట్‌లో ఈ టాప్-10 బౌలర్ల జాబితాను ప్రకటించారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్, శ్రీలంక స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ కంటే బుమ్రా ముందుండటం విశేషం.

మొదటి రెండు స్థానాల్లో వార్న్, అండర్సన్

ఈ జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజ లెగ్ స్పిన్నర్ దివంగత షేన్ వార్న్ అగ్రస్థానంలో నిలవగా, ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్ రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. మూడు ఫార్మాట్లలో కలిపి 243 అంతర్జాతీయ మ్యాచుల్లో 511 వికెట్లు పడగొట్టిన జస్ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో నిలిచారు. స్వదేశీ, విదేశీ మైదానాల్లో ఏకరీతిగా రాణించే బుమ్రా, భారత్ సాధించిన రెండు టీ20 ప్రపంచకప్ విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

టాప్-10 బౌలర్ల వివరాలు

ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ 4వ స్థానంలో, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ 5వ స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధికంగా 1,347 వికెట్లు తీసిన ముత్తయ్య మురళీధరన్ 6వ స్థానానికి పరిమితమయ్యారు. సౌతాఫ్రికాకు చెందిన డేల్ స్టెయిన్ (7), కాగిసో రబాడా (8), షాన్ పొలాక్ (9) తదుపరి స్థానాల్లో నిలవగా, ఆస్ట్రేలియా ఎడమచేతి వాటం పేసర్ మిచెల్ స్టార్క్ 10వ స్థానంలో నిలిచారు.

చోటు దక్కని దిగ్గజాలు

అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులు సాధించిన భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అనిల్ కుంబ్లేలతో పాటు ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లయన్, న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీలకు ఈ జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం.

బట్లర్ - బ్రాడ్ ఎంపిక చేసిన టాప్-10 బౌలర్లు:

షేన్ వార్న్ (ఆస్ట్రేలియా)
జేమ్స్ అండర్సన్ (ఇంగ్లండ్)
జస్ప్రీత్ బుమ్రా (భారత్)
గ్లెన్ మెక్‌గ్రాత్ (ఆస్ట్రేలియా)
పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా)
ముత్తయ్య మురళీధరన్ (శ్రీలంక)
డేల్ స్టెయిన్ (దక్షిణాఫ్రికా)
కాగిసో రబాడా (దక్షిణాఫ్రికా)
షాన్ పొలాక్ (దక్షిణాఫ్రికా)
మిచెల్ స్టార్క్ (ఆస్ట్రేలియా)



ఎస్ఆర్‌హెచ్‌లోకి యార్కర్ల కింగ్ నటరాజన్ రీఎంట్రీ..

ట్రేడ్ డీల్ ద్వారా జట్టులోకి..

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 2027 సీజన్ మినీ వేలానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) అభిమానులకు ఆరెంజ్ ఆర్మీ గుడ్ న్యూస్ అందించింది. జట్టు మాజీ పేసర్, యార్కర్ల కింగ్ టీ నటరాజన్ తిరిగి సొంత గూటికి చేరాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ప్లేయర్ స్వాప్ ట్రేడ్ డీల్ ద్వారా నటరాజన్‌ను సన్‌రైజర్స్ మళ్లీ సొంతం చేసుకుంది. ఈ డీల్‌లో భాగంగా నటరాజన్‌కు బదులుగా లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీని ఢిల్లీకి వదులుకుంది. ఈ ట్రేడ్‌ను ఐపీఎల్ నిర్వాహకులు బుధవారం అధికారికంగా ధ్రువీకరించారు.

నటరాజన్ ప్రయాణం మరియు రీఎంట్రీ విశేషాలు

నటరాజన్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోనే ఐపీఎల్‌లో తన ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు. 2020 నుంచి 2024 వరకు ఐదు సీజన్ల పాటు ఆరెంజ్ ఆర్మీకి ప్రాతినిధ్యం వహించిన అతను, అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2024 సీజన్‌లో 19 వికెట్లు పడగొట్టి జట్టు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలంలో నటరాజన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.10.75 కోట్లకు దక్కించుకుంది. ఇప్పుడు ట్రేడ్ డీల్‌లో భాగంగా రూ.5 కోట్ల సవరించిన ఫీజుతో అతను మళ్లీ సన్‌రైజర్స్ జట్టులోకి వచ్చాడు. నటరాజన్ పునరాగమనంతో ఆరెంజ్ ఆర్మీ పేస్ బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా మారనుంది.



ఢిల్లీ క్యాపిటల్స్‌కు జీషన్ అన్సారీ

మరోవైపు, సన్‌రైజర్స్ వదులుకున్న లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ తన బేస్ ప్రైజ్ రూ.40 లక్షలతోనే ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి చేరాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ తరఫున ఎంట్రీ ఇచ్చిన అన్సారీ 10 మ్యాచ్‌లలో 6 వికెట్లు తీశాడు. అయితే ఆ తర్వాత ఫామ్ కోల్పోవడం, శివాంగ్ కుమార్, హర్ష్ దూబే వంటి యువ ఆటగాళ్ళు రాణించడంతో అతనికి అవకాశాలు కరువయ్యాయి. ప్రస్తుతం ఈ ట్రేడ్ డీల్‌పై ఎస్ఆర్‌హెచ్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, ఫ్రాంచైజీ యాజమాన్యాన్ని, ఓనర్ కావ్య మారన్‌ను ప్రశంసిస్తున్నారు.

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్ల జోరు



టాప్-4లో ముగ్గురు టీమిండియా బ్యాటర్లు!

బలగం టీవీ, దుబాయ్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. టీ20 బ్యాటింగ్ విభాగంలో టాప్-4 ర్యాంకుల్లో ఏకంగా ముగ్గురు భారత ఆటగాళ్లే చోటు సంపాదించడం విశేషం. వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఆకట్టుకున్న టీమిండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మూడు స్థానాలు ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకున్నాడు.

కెరీర్ బెస్ట్ ర్యాంక్‌కు శ్రేయస్ అయ్యర్

లక్నో వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో కేవలం 42 బంతుల్లోనే శతకం బాదిన శ్రేయస్ అయ్యర్, ఆ తర్వాత రాంచీలో జరిగిన రెండో టీ20లో 18 బంతుల్లో 40 పరుగులు చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ అద్భుత ఫామ్‌తో అతను 798 రేటింగ్ పాయింట్లతో తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంక్‌ను సాధించాడు. మరోవైపు భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 904 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, యువ ఓపెనర్ అభిషేక్ శర్మ 891 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. శ్రీలంకపై వరుస అర్ధశతకాలు సాధించిన పాకిస్తాన్ కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్ (883 పాయింట్లు) మూడో స్థానంలో ఉన్నాడు.

ఇతర భారత ఆటగాళ్ల ర్యాంకులు

టీమిండియా వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపరుచుకుని 9వ ర్యాంక్‌కు చేరుకోగా, సంజూ శాంసన్ నాలుగు స్థానాలు ఎగబాకి 27వ స్థానంలో నిలిచాడు. శివమ్ దూబే నాలుగు స్థానాలు దిగజారి 44వ ర్యాంక్‌కు పడిపోగా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 46వ స్థానంలో కొనసాగుతున్నాడు.

టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మాట్ రేన్ షా రికార్డు జంప్

అంతర్జాతీయంగా ఇతర ఆటగాళ్ల ప్రదర్శనలను పరిశీలిస్తే, వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ 2 స్థానాలు, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 13 స్థానాలు మెరుగుపరుచుకున్నారు. శ్రీలంకపై రాణించిన పాకిస్తాన్ ఆటగాడు మస్ సదాకర్ ఏకంగా 187 స్థానాలు ఎగబాకి 45వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మాట్ రేన్‌షా 147 స్థానాలు ఎగబాకి 49వ స్థానానికి చేరుకున్నాడు. దర్బన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో అతను (190, 82) భారీ ఇన్నింగ్స్‌లతో మెరిశాడు. బంగ్లాదేశ్‌పై సెంచరీలు సాధించిన అఫ్గానిస్థాన్ ఆటగాళ్లు రెహ్మత్ షా 13వ ర్యాంక్‌కు, సెటిగొల్లా అటల్ 41 స్థానాలు ఎగబాకి మెరుగైన స్థానాలకు చేరుకున్నారు.

ప్రపంచ యు-19 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడనున్న 18 మంది సభ్యుల భారత జట్టు!



బలగం టీవీ, న్యూఢిల్లీ

మాంటెనెగ్రోలోని బుడ్వా వేదికగా అక్టోబర్ 18 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ యు-19 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు 18 మంది సభ్యులతో కూడిన భారత జట్టు బుధవారం పయనమైంది. మూడేళ్ల క్రితం అమెరికాలోని కొలరాడోలో జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో భారత్ 4 స్వర్ణాలు, 8 రజతాలు, 5 కాంస్యాలతో మొత్తం 17 పతకాలు సాధించి ఇంగ్లండ్ తర్వాత రెండో స్థానంలో నిలిచింది.

పతకాలపై బిఎఫ్ఐ అధ్యక్షుడు ధీమా


ఈ ఏడాది ప్రారంభంలో జకార్తాలో జరిగిన ఆసియా యు-19 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన విజేతలతో పాటు ఎంపిక ట్రయల్స్‌లో నెగ్గిన క్రీడాకారులతో ఈ జట్టును ఏర్పాటు చేశారు. భారత బాక్సింగ్ ఫెడరేషన్ (BFI) అధ్యక్షుడు అజయ్ సింగ్ మాట్లాడుతూ.. "మన వద్ద చాలా బలమైన జట్టు ఉంది. ప్రతీ బాక్సర్ ఏడాది పొడవునా అద్భుతంగా రాణిస్తున్నారు. ఎక్కువ విభాగాల్లో పతకాలు సాధిస్తూ, గత ఎడిషన్ కంటే స్వర్ణ పతకాల సంఖ్యను పెంచుకుంటామని నమ్మకం ఉందన్నారు" అని పేర్కొన్నారు.

భారత జట్టు వివరాలు:

మహిళల విభాగంలో ఆసియా యు-19 గోల్డ్ మెడలిస్ట్ ప్రాచి (57 కేజీలు) తో పాటు జోయ్‌శ్రీ దేవి చిరమ్ (54 కేజీలు), చాహత్ (60 కేజీలు), అన్షిక (75 కేజీలు), మేఘా షియోకండ్ (80 కేజీలు), ప్రాచి తోకాస్ (80+ కేజీలు) ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. పురుషుల విభాగంలో ఆసియా సిల్వర్ మెడలిస్టులు ఆదిత్య (55 కేజీలు), ధృవ్ (90 కేజీలు) లతో పాటు అనుభవజ్ఞుడైన మౌసమ్ సుహాగ్ జట్టులో ఉన్నారు.

మహిళల జట్టు: హిమాన్షి (48 కేజీలు), జోయ్‌శ్రీ దేవి చిరమ్ (54 కేజీలు), ప్రాచి (57 కేజీలు), చాహత్ (60 కేజీలు), హర్షిక (65 కేజీలు), లక్షు (70 కేజీలు), అన్షిక (75 కేజీలు), మేఘా షియోకండ్ (80 కేజీలు), ప్రాచి తోకాస్ (80+ కేజీలు).

పురుషుల జట్టు: అమన్ దేవ్ (50 కేజీలు), ఆదిత్య (55 కేజీలు), శివం (60 కేజీలు), మౌసమ్ సుహాగ్ (65 కేజీలు), ప్రశాంత్ (70 కేజీలు), లోకేష్ (80 కేజీలు), త్రిదేవ్ (85 కేజీలు), ధృవ్ (90 కేజీలు), క్రిష్ (90+ కేజీలు).



ఆసియా గేమ్స్ విజేతలైన భారత హాకీ క్రీడాకారులకు నగదు పురస్కారాలు

సన్మానించిన శివత్రినేత్ర గ్రూప్!

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకాలు సాధించిన భారత పురుషుల, మహిళల హాకీ క్రీడాకారులతో పాటు కోచ్‌లను శివత్రినేత్ర గ్రూప్ బుధవారం ఘనంగా సన్మానించింది. క్రీడాకారులు సాధించిన విజయాన్ని, వారి కష్టాన్ని గుర్తిస్తూ ప్రోత్సహించేందుకు గాను ప్రతి క్రీడాకారుడికి, కోచ్‌లకు రూ. 51,000 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశారు.

వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

న్యూఢిల్లీలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో మహిళా జట్టు నుంచి నేహా, జ్యోతి రుమావత్, సాక్షి రాణా మరియు పురుషుల జట్టు నుంచి యశ్‌దీప్ సివాచ్, అభిషేక్ నైన్, సుమిత్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు. వీరితో పాటు ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీత, ప్రముఖ హాకీ కోచ్ ప్రీతమ్ సివాచ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విమానయానం, రియల్ ఎస్టేట్, స్పోర్ట్స్, సాంకేతిక రంగాలలో విస్తరించిన శివత్రినేత్ర గ్రూప్ ఈ వేడుకను ఏర్పాటు చేసింది.

యాజమాన్యం స్పందన

శివత్రినేత్ర గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ బిజేందర్ కుమార్ మాట్లాడుతూ.. "క్రీడాకారులు సాధించిన ఈ విజయాలు ఏళ్ల తరబడి వారు చేసిన కృషి, త్యాగాలు, క్రమశిక్షణ మరియు పట్టుదలకు ప్రతిరూపం. వారి సేవలను గుర్తించడం, వారి అంకితభావాన్ని అభినందించడం మరియు యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు. ఇటువంటి కార్పొరేట్ ప్రోత్సాహం తమ మానసిక స్థైర్యాన్ని మరింత పెంచుతుందని క్రీడాకారులు, కోచ్‌లు సంతోషం వ్యక్తం చేశారు.

ఢిల్లీ క్యాపిటల్స్‌లో గెలుపు నమ్మకాన్ని తిరిగి తీసుకొస్తాం

అసిస్టెంట్ కోచ్ యువరాజ్ సింగ్!

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో విజయం సాధించగలమనే ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆ జట్టు అసిస్టెంట్, బ్యాటింగ్ కోచ్ యువరాజ్ సింగ్ తెలిపారు. హెడ్ కోచ్ సౌరవ్ గంగూలీతో కలిసి తాను ఈ దిశగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. 2008లో లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఢిల్లీ ఒక్కసారి కూడా టైటిల్ సాధించకపోగా, చివరిసారిగా 2021 సీజన్‌లో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది.

ప్రధాన లక్ష్యం ప్లేఆఫ్స్ అర్హత.. అంతిమ లక్ష్యం టైటిల్!

ఫ్రాంచైజీ విడుదల చేసిన ప్రకటనలో యువరాజ్ సింగ్ మాట్లాడుతూ.. "మా జట్టుకు అద్భుతమైన సామర్థ్యం ఉంది. ఆటగాళ్లలో గెలుపుపై నమ్మకాన్ని పెంచేందుకే దాదా (గంగూలీ), నేను ఇక్కడికి వచ్చాం. ముందుగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం మా తొలి లక్ష్యం. అయితే మేం ట్రోఫీ గెలవడానికే ఇక్కడ ఉన్నాం, అది సాధ్యం కాకపోవడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. గతంలో టైటిల్ గెలవనంత మాత్రాన భవిష్యత్తులో గెలవలేమని కాదు. ఎలాంటి జట్టు ఎదురైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోరాడేందుకు సిద్ధంగా ఉండే మానసిక దృఢత్వాన్ని జట్టులో నింపాలనుకుంటున్నాం" అని స్పష్టం చేశారు.

జట్టు కలయికలు, యువ ఆటగాళ్లపై దృష్టి

ఈ స్టాయి క్రికెట్‌లో అందరికీ నైపుణ్యాలు ఉంటాయని, అయితే మ్యాచ్ గెలవడానికి ఆత్మవిశ్వాసం అత్యంత కీలకమని యువరాజ్ పేర్కొన్నారు. కేఎల్ రాహుల్ అద్భుతమైన, పరిణతి చెందిన ఆటగాడని, ట్రిస్టన్ స్టబ్స్ ఎంతో ఉత్సాహవంతుడని అభినందించారు. వీరితో పాటు సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ వంటి మంచి హిట్టర్లు జట్టులో ఉన్నారని తెలిపారు. బ్యాటింగ్ లోతును పెంచుతూ, సరైన బౌలింగ్, ఫీల్డింగ్ కలయికలతో సమర్థవంతమైన జట్టును తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

గంగూలీ పిలుపుతోనే బాధ్యతలు!

సౌరవ్ గంగూలీ కోచింగ్ బృందంలో చేరాలని అడిగిన వెంటనే ఆలోచించకుండా ఒప్పుకున్నానని యువరాజ్ గుర్తు చేసుకున్నారు. "దాదా నన్ను 'నా అసిస్టెంట్‌గా ఉంటావా?' అని అడిగారు. దానికి నేను 'గత 25 ఏళ్లుగా మీ అసిస్టెంట్‌గానే ఉన్నాను కదా, ఇప్పుడు కూడా అలాగే చేస్తాను' అని సరదాగా చెప్పాను. గతంలో భారత జట్టులో యువ ఆటగాళ్లను ఎలా ఒకతాటిపైకి తెచ్చి, విదేశాల్లోనూ గెలవగలమనే నమ్మకాన్ని గంగూలీ నింపారో, ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్‌లో కూడా అదే వాతావరణాన్ని సృష్టిస్తాం" అని యువరాజ్ ముగించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

400 కుటుంబాలు దత్తత తీసుకున్న రష్మిక..




జయమ్మకి నాకు అదే పోలిక!

ఒక్క టాలీవుడ్ లోనే కాకుండా ఇండియన్ సినిమా మార్కెట్ లో కూడా తనదైన ముద్ర వేసుకున్న టాలెంటెడ్ హీరోయిన్ రష్మిక మందన్నా ఇప్పుడు భారీ సినిమా 'రణబాలి'తో పలకరించడానికి రాబోతుంది. అయితే హీరో విజయ్ దేవరకొండతో పెళ్లి అయ్యా క ఇద్దరూ కలిసి పలు సేవా కార్యక్రమాలు కూడా చేసిన సంగతి తెలిసిందే. అంతకు ముందు కూడా విజయ్ కొందరు పేద విద్యా ర్థులకి తన ఆసరా అందించాడు.ఇక ఇదిలా ఉండగా ఇపుడు రష్మిక కూడా తన భర్త అడుగు జాడల్లోనే నడుస్తుంది. ఇప్పటి వరకు బయటకి రాని ఒక విషయాన్ని ఆమె రివీల్ చేసింది. ఆమె హైదరాబాద్, మహబూబ్ నగర్, బెంగళూరు అలాగే కొచ్చి, చైన్నై, కొడగు అలానే విజయవాడ ప్రాంతాల నుంచి మొత్తం 400 కుటుంబాలని దత్తత తీసుకుంటున్నాను అని ఆమె తెలిపింది.ప్రస్తుతం వారి అందరికీ కావాల్సిన సరుకులు బియ్యం, గోధుమ పిండి, రాగి పిండి, వంట నూనె, పప్పులు ఇలా మొత్తం 13 రకాల వంట సామాన్లు 3 నెలల పాటు ప్రస్తుతం ఒకేసారి పంపుతున్నాని అని తెలిపింది. ఇక అంతే కాకుండా ఏడాది పాటుగా వారికి కావాల్సిన సాయం ప్రతిదీ, ఆర్థికంగా కూడా అందిస్తానని హామీ ఇచ్చింది.చిన్న కరుణ కూడా ఒక వ్యక్తి జీవితాన్ని మార్చగలదు, అది పెద్దదేమీ కాన వసరం లేదు.. మనమందరం ఏదో ఒక చిన్న విషయంతోనే ప్రారంభిద్దాం నన్ను నమ్మండి, గత కొన్నేళ్లుగా నేను గడిపిన నిద్రలేని రాత్రులు, గాయాలు, కష్టాలు, బాధ, కన్నీళ్లు, అన్నిటికీ ఈ చిరునవ్వులే ప్రతి ఫలం.. ఇది వెలకట్టలేనిది అని వారికి అందించిన సాయం విషయంలో ఆమె చెప్పుకొచ్చింది.అంతే కాకుండా రణబాలి లో చేసిన జయమ్మ పాత్రకి తనకి ఉన్న పోలికల్లో ఆమెకి ఉన్న ఈ గుణం కూడా ఒకటి అని చెప్పుకొచ్చింది. దీనితో రష్మిక విశాల హృదయాన్ని చూసి అభిమానులు మరింత గర్వం వ్యక్తం చేస్తుండగా ఇతరులు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.



యష్ అడ్డాలో 'రామాయణ' రెండో ట్రైలర్ లాంచ్?



ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ విజువల్ వండర్ సినిమానే 'రామాయణ'. రణబీర్ కపూర్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కించిన ఈ సినిమా విడుదల మరికొన్ని రోజుల వ్యవధిలో ఉంది. ఇక ఈ గ్యాప్ లో సినిమా ప్రమోషన్స్ కూడా నెమ్మదిగా మొదలు పెట్టారు. ఇక ఇందులోనే సినిమా రెండో ట్రైలర్ ని కూడా రిలీజ్ చేయడం కన్ఫర్మ్ అయ్యింది.అయితే ఈ ట్రైలర్ లాంచ్ కి వేదిక కూడా ఇప్పుడు ఖరారు అయినట్టు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణ పాత్రలో నటించిన కన్నడ రాకింగ్ స్టార్ యష్ సొంత గడ్డ కర్ణాటక, బెంగళూరులో ఈ సినిమా ట్రైలర్ ని గ్రాండ్ ఈవెంట్ తో లాంచ్ చేయనున్నట్టుగా ఇప్పుడు తెలుస్తుంది. సో దీనిపై అధికారిక క్లారిటీ ఒక్కటి రావాల్సి ఉంది. మరి ఈ సినిమాలో కాజల్, రకుల్, సన్నీ డియోల్ అలాగే అనుపమ్ ఖేర్ తదితరులు నటించగా నవంబర్ 5న సినిమా విడుదల కాబోతుంది.

'జార్జ్ క్రిష్' సెట్స్ లో పూరి జగన్నాథ్ సర్ప్రైజ్..



టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ నటి మానస వారణాసి హీరోయిన్ గా స్టార్ దర్శకుడు శ్రీను వైట్ల తెరకెక్కిస్తున్న అవైటెడ్ ఎంటర్టైనర్ నే 'జార్జ్ క్రిష్'. రీసెంట్‌గా ఇచ్చిన అనౌన్సమెంట్ తో డీసెంట్ బజ్ ని అందుకున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తు తం శరవేగంగా కొనసాగుతుంది. ఇక ఈ సినిమా షూటింగ్ అవుతున్న సమయంలో మరో స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్ సెట్స్ లో సర్ప్రైజ్ చేయడం ఇప్పుడు వైరల్ గా మారింది.ఇక పూరి విజిట్ పై దర్శకుడు శ్రీను వైట్ల షేర్ చేసిన వీడియో వైరల్ గా మారింది. ఇక సెట్స్ లోకి వచ్చిన పూరి, శ్రీను వైట్లఅండ్ టీంతో కాసేపు ముచ్చటించారు. దీనితో వీరి కలయికపై శ్రీను వైట్ల ఆనం దం వ్యక్తం చేస్తూ నా డియరెస్ట్ ఫ్రెండ్ ని చాలా కాలం తర్వాత కలవడం సంతోషంగా ఉందని తెలిపారు.పూరిజగన్నాథ్ ఆనందం వ్యక్తం చేస్తూ జార్జ్ క్రిష్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకున్నారు.

ఎంజీఆర్ బయోపిక్‌లో జయలలితగా త్రిష..

దర్శకుడు బషీర్ కామెంట్స్ వైరల్

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత సినీ దిగ్గజం ఎంజీఆర్ జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ తెరకెక్కనుంది. నటుడు, దర్శక నిర్మాత జె.ఎం. బషీర్ ఈ చిత్రంలో ఎంజీఆర్ పాత్రను పోషించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత పాత్ర కోసం ప్రముఖ హీరోయిన్ త్రిషను సంప్రదిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఈ బయోపిక్‌పై సినీ వర్గాల్లో ఆసక్తి మొదలైంది.చెన్నైలో మీడియాతో మాట్లాడిన జె.ఎం. బషీర్.. తాను తెరకెక్కించనున్న 'పురట్చితలైవర్ డాక్టర్ ఎంజీఆర్' బయోపిక్ వివరాలను వెల్లడించారు. గతంలో పసుంపొన్ ముత్తురామలింగ దేవర్ జీవిత కథ ఆధారంగా రూపొందించిన 'పసుంపొన్ దేవర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఆదరణ లభించిందని చెప్పారు. ఇప్పుడు ఎంజీఆర్ జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యానని తెలిపారు.ఈ సినిమా చిత్రీకరణ అక్టోబర్ 17 నుంచి రామనాథపురంలో ప్రారంభం కానుందని వెల్లడించారు. ఎంజీఆర్ బాల్యం, యవ్వనం, సినీ ప్రయాణం, రాజకీయ జీవితం వంటి కీలక అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు వివరించారు. ఈ చిత్రానికి సంబంధించిన దర్శకుడు, సంగీత దర్శకుడి పేర్లను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ఈ బయోపిక్‌లో దివంగత జయలలిత పాత్ర అత్యంత కీలకంగా ఉండనుంది. ఈ పాత్రలో త్రిషను నటింపజేయాలని భావిస్తున్నట్లు జె.ఎం. బషీర్ తెలిపారు. ఇందుకోసం ఆమెను సంప్రదిస్తున్నామని వెల్లడించారు. అయితే త్రిష ఈ పాత్రకు అంగీకరించారా? లేదా? అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు.త్రిష, తన కుమార్తె మంచి స్నేహితులని బషీర్ పేర్కొన్నారు. ప్రస్తుతం వారిద్దరూ కలిసి ఓ సినిమాలో నటిస్తున్నారని తెలిపారు. జయలలిత పాత్రలో త్రిష కనిపిస్తే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



అయితే ఈ పాత్రకు త్రిష ఎంపికైనట్లు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఎంజీఆర్ జీవితంతో పాటు తమిళ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పలువురు ప్రముఖుల పాత్రలు కూడా ఈ సినిమాలో ఉండనున్నాయి. మాజీ ముఖ్యమంత్రులు అన్నాదురై, కరుణానిధి పాత్రలను కూడా చూపించనున్నట్లు జె.ఎం. బషీర్ వెల్లడించారు. ఈ పాత్రల్లో ఎవరు నటిస్తారనే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు.ఎంజీఆర్ సినీ రంగంలో సాధించిన విజయాలు, రాజకీయాల్లో ఆయన ఎదుగుదల, జయలలితతో ఉన్న అనుబంధం వంటి అంశాలు ఈ బయోపిక్‌లో ఎలా చూపిస్తారనే ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఎంజీఆర్, జయలలిత పాత్రల కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

'కల్కి' సినిమాటిక్ యూనివర్స్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు చేస్తున్న పలు బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ లలో దర్శకుడు నాగ్ అశ్విన్ తో చేయనున్న క్రేజీ ప్రాజెక్ట్ కల్కి పార్ట్ 2 కూడా ఒకటి. మొదటి భాగం భారీ హిట్ అయ్యింది. దీనితో పార్ట్ 2 కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో పలు ఆసక్తికర మార్పులు చేర్పులతో ఈ సినిమా మొదలు కాబోతుం ది.అయితే వరల్డ్ సినిమా దగ్గర సక్సెస్ అయ్యిన సినిమాటిక్ యూనివర్స్ కాన్సెప్ట్ తోనే తన వెర్షన్ ని నాగ్ అశ్విన్ బిల్డ్ చేస్తుండగా ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ బజ్ కల్కి సినిమాటిక్ యూనివర్స్ కి సంబంధించి వినిపిస్తుంది. ప్రస్తుతం కల్కి 2 తో పాటుగా నాగ్ అశ్విన్ ఈ సినిమాలో కొన్ని ముఖ్య పాత్రలు దుల్కర్, సాయి పల్లవి లపై కూడా సెపరేట్ సిరీస్ లాంటివి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది.దీనితో ఈ కల్కి అనే యూనివర్స్ మరింత లోతుగా విస్తరించే అవకాశం ఉంది. ఆల్రెడీ పార్ట్ 1 విడుదలకి ముందు ఓ యానిమేషన్ సిరీస్ ని వదిలిన సంగతి తెలిసిందే. అలానే ఇపుడు దుల్కర్, సాయి పల్లవి లపై సిరీస్ లు కూడా ఉంటాయా అనేది చూడాలి. మొత్తానికి నాగ్ అశ్విన్ మాత్రం తన విజన్ తో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నాడని చెప్పొచ్చు.

నైజాంలో షురూ అయ్యిన 'రణబాలి' బుకింగ్స్!



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా టాలెంటెడ్ దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కించిన ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కి విడుదలకి రాబోతుంది. అయితే ఈ సినిమా ఆల్రెడీ యూ ఎస్ మార్కెట్ లో సాలిడ్ బుకింగ్స్ ని అందు కున్న ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో కూడా బుకింగ్స్ తెరుచుకుంటుంది.లేటెస్ట్ గా నైజాం మార్కెట్ లో రణబాలి బుకింగ్స్ మొదలయ్యా యి.ఎక్స్‌క్లూజివ్‌గా ఈ సినిమా బుకింగ్స్ డిస్ట్రి క్ట్‌లో మొదట మొదలయ్యాయి.

ఇక్కడ కూడా ఈ సినిమా బుకింగ్స్ సాధారణ ధరల తోనే మొదలు కావడం ఒక ప్లస్ పాయిం ట్ అని చెప్పొచ్చు. సో మన దగ్గర ఈ సినిమా రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి అజయ్ అతుల్ లు సంగీతం అం దించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.



సీక్వెల్ హైప్ ఉన్నా 'కూలీ' కంటే వెనుకబడ్డ 'జైలర్ 2'!

కోలీవుడ్ ఆడియెన్స్‌తో పాటుగా తెలుగు ఆడియెన్స్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్రేజీ సీక్వెల్ సినిమానే 'జైలర్2'. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కలయిక లో చేసిన ఈ సీక్వెల్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రేపు గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది. అయితే ఈ సినిమా రిలీజ్ దగ్గరకి వచ్చేసింది కానీ ప్రీ సేల్స్ లో మాత్రం సీక్వెల్ హైప్ ఉన్నప్పటికీ చాలా వెనుకబడే ఉందని చెప్పాలి.జైలర్ 2 కంటే ముందు రజిని చేసిన సినిమా 'కూలీ' ఒకరోజు ముం దు ప్రీ సేల్స్‌లో దాదాపు1.8 మిలియన్ టికెట్ సేల్స్‌ని బుక్ మై షోలో క్రాస్ చేసింది. కానీ జైలర్ మాత్రం ఇంకా 1 మిలియన్ కూడా క్రాస్ చేయలేదు. దీనితో ఈ సినిమా ఎంత వెనుకబడి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ బజ్ తో అయితే యూనానిమస్ పాజిటివ్ టాక్ పడితే కానీ మళ్ళీ జైలర్ లాంటి మ్యాజిక్ రిపీట్ కాదు. సో జైలర్ 2 ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.